ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

**పాత్రికేయులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -363 పేజీలు - 8 వెల - 03/- బుధవారం 22 ఏప్రిల్ 2026

# ఎన్‌డిఏకు ఓటేయండి



**పూర్వవైభవం రావాలంటే మార్పు రావాలి**

**మోడీ నేతృతత్వంలో దేశానికి సమర్థ నాయకత్వం**

**ఎన్‌డిఎ నేతలతో చంద్రబాబు మీడియా సమావేశం**




**చెన్నై, ఏప్రిల్ 21 (రిపబ్లిక్ న్యూస్):**):తమిళ ప్రజల భవిష్యత్తు కోసం తానే స్వయంగా చెన్నైకి వచ్చినట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. దేశాభివృద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోదీ ముందు చూపుతో ఆలోచిస్తారని.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏకు ఓటు వేయాలని ఆయన కోరారు. తమిళనాడుకు పూర్వ వైభవం రావాలంటే ఎన్డీయే కూటమిని గెలిపించాలి. దేశానికి నరేంద్ర మోదీ వంటి సమర్థ నాయకత్వం ఉంది. సరైన సమయంలో మంచి ఆలోచన చేయాలని తమిళనాడు ప్రజలను కోరుతున్నా. సమర్థులను ఎన్నుకుంటే బంగారు భవిష్యత్తు ఉంటుందని చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు దేశంలో చెన్నై కీలక స్థానంలో ఉందని.. ఇప్పుడు పరిస్థితి మారిందన్నారు. నగర అభివృద్ధి గణనీయంగా మందగించిందని.. చెన్నై ఎయిర్‌పోర్టు పరిస్థితి సంతృప్తికరంగా లేదన్నారు. బెంగళూరు, హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందాయని.. ఐటీ, మౌలిక వసతులు, పెట్టుబడుల విషయంలో ముందున్నాయని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. తమిళనాడులో సీఎం చంద్రబాబు పర్యటన రెండో రోజు కొనసాగుతోంది. ఎన్డీఏకి మద్దతు కోరుతూ చెన్నైలో చంద్రబాబు మీడియా సమావేశం నిర్వహించారు. మీడియా సమావేశంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, తమిళనాడు ఎన్‌డిఎ నేతలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..'తమిళనాడుకు **మిగతా 2లో...**

# చర్చలకు ఇరాన్ నో

**ఒప్పందం కుదరకపోతే బాంబు దాడులే : ట్రంప్ బెదిరింపు**

**ఎలాంటి చర్చలకైనా సిద్ధం : ఇరాన్**

**నేటితో ముగియనున్న కాల్పుల విరమణ ఒప్పందం**

**నేడు ఇస్లామాబాద్‌కు అమెరికా, ఇరాన్ బృందాలు : పాకిస్తాన్**




**ఏప్రిల్ 21 (రిపబ్లిక్ న్యూస్):**
కాల్పుల విరమణ ఒప్పందం మరికొన్ని గంటల్లో ముగియబోతున్న నేపథ్యంలో ఇరాన్, అమెరికా మధ్య పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో జరగాల్సిన శాంతి చర్చలపై అనిశ్చితి కొనసాగుతోంది. అమెరికాతో రెండో విడత చర్చలు జరిపే ప్రశ్నే లేదని ఇరాన్ తేల్చి చెప్పింది. అమెరికా డిమాండ్ల చిట్టా పెరిగిపోతోందని, అవాస్తవ అంచనాలు వేస్తోందని, వైఖరిని తరచూ మార్చుకుంటోందని, పరస్పర విరుద్ధ ప్రకటనలు చేస్తోందని మండిపడింది. **మిగతా 2లో...**

# బస్సులు బంద్

**ప్రభుత్వంతో కార్మిక సంఘాల చర్చలు విఫలం**

**సమ్మెలోకి 39 వేల మంది ఆర్టీసీ కార్మికులు**

**హడావిడిగా ఐఏఎస్‌ల కమిటీ ఏర్పాటు చేసిన ప్రభుత్వం**

**జేఏసీని నాలుగు వారాల గడువు కోరిన కమిటీ**

**తిరస్కరించిన ఆర్టీసీ కార్మిక సంఘాలు**

**మా డిమాండ్లన్నీ పాతవేనని స్పష్టీకరణ**

**నిలిచిపోనున్న 10వేల ఆర్టీసీ సర్వీసులు**

**హైదరాబాద్ ఏప్రిల్ 21 (రిపబ్లిక్ న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ)లో సమ్మె సైరన్ మోగింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 53 రోజుల చారిత్రాత్మక సమ్మె తర్వాత సంస్థలోని కార్మిక సంఘాలన్నీ ఐక్యంగా మరోసారి సమ్మెలోకి వెళ్లాయి. సమ్మెలోకి వెళ్తామని టీజీఎస్‌ఆర్టీసీ జేఏసీ నేతలు ముందుగానే కార్మిక శాఖ ద్వారా నోటీసు ఇచ్చి, ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అయినా ప్రభుత్వం సమ్మె నివారణకు ప్రత్యేకంగా ఎలాంటి చర్యలు తీసుకోలేదు**మిగతా 2లో...**




# కేరళలో బాణసంచా పేలుడు

**13 మంది మృతి, పలువురికి గాయాలు..**



**తిరువనంతపురం : ఏప్రిల్ 21 (రిపబ్లిక్ న్యూస్):**
కేరళలోని త్రిసూర్‌లో మంగళవారం బాణాసంచా తయారీలో భారీ పేలుడు సంభవించింది. ఈ దుర్ఘటనలో 13 మంది మృతి చెందగా, పలువురు గాయపడ్డారని రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ తెలిపింది. రాష్ట్ర యంత్రాంగాన్ని సహాయచర్యల నిమిత్తం పంపించామని ముఖ్యమంత్రి పినరయి విజయన్ తెలిపారు. త్రిస్సూర్‌లో బాణసంచా పేలుడు కారణంగా తలెత్తిన అత్యవసర పరిస్థితిని ఎదుర్కోవడానికి రాష్ట్ర విపత్తు సహాయ నిధి నుండి



# ఆధునిక పాలనపై అధ్యయనం

**సింగపూర్ చేరుకున్న ఎపి మంత్రుల బృందం**

**వారం పాటు సింగపూర్‌లో మంత్రుల పర్యటన**

**అమరావతి ఏప్రిల్ 21 (రిపబ్లిక్ న్యూస్):**):ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వానికి చెందిన ఏడుగురు మంత్రుల బృందం అధికారిక పర్యటన నిమిత్తం సింగపూర్ చేరుకుంది. ఈ నెల 27వ తేదీ వరకు మొత్తం ఏడు రోజుల పాటు ఈ పర్యటన కొనసాగనుంది. మంత్రుల సింగపూర్ పర్యటనకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా అనుమతి ఇచ్చిన విషయం విదితమే.. సుపరిపాలన, ఆధునిక పరిపాలనా విధానాలు, ఉత్తమ పాలనా పద్ధతులు అధ్యయనం చేయడం ఈ పర్యటన ప్రధాన ఉద్దేశ్యంగా ప్రభుత్వం వెల్లడించింది.**మిగతా 2లో...**

# రాజకీయ హత్యలకు డెన్‌గా వైసిపి



**పార్టీ అనుమతులపై ఇసి ఆలోచన చేయాలి**

**దస్తగిరి హత్యతో వైసిపి నైజం మరింత బయటపడింది**

**మంత్రి కొలుసు పార్థసారథి సంచలన వ్యాఖ్యలు**

**అమరావతి, ఏప్రిల్ 21 (రిపబ్లిక్ న్యూస్):** వైసీపీ రాజకీయ పార్టీ కాదని.. హత్య రాజకీయాలకు డెన్‌గా తయారైందని ఆంధ్రప్రదేశ్ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజకీయ పార్టీగా కొనసాగే అర్హత వైసీపీకి లేదని ధ్వజమెత్తారు. ఆ పార్టీ అనుమతులపైన ఎలక్షన్ కమిషన్ కూడా ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. వైసీపీ కార్యకర్త పెద్ద దస్తగిరి హత్య వెనక ఆ పార్టీ పెద్దల హస్తం ఉందని ఆరోపించారు.**మిగతా 2లో...**

# ముగిసిన ప్రచారం

**తమిళనాడులో**

**బెంగాల్‌లో తొలి దశకు కూడా..**



# ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తారా..?

**ఉద్యోగ సంఘ నేత వెంకట్రామిరెడ్డిని డిస్మిస్ చేసిన సర్కారు... మండిపడ్డ జగన్**

**హామీలు నెరవేర్చలేక భయంతోనే చంద్రబాబు కక్ష సాధింపు చర్యలు అంటూ ఆగ్రహం**

**అశోక్ బాబు విషయంలో ఓ నీతి, ఇతరులకు మరో నీతా అని ప్రశ్న**



# కేరళలో బాణసంచా పేలుడు

**మొదటిపేజీ తరువాయి**

తక్షణమే రూ. 50 లక్షలను విడుదల చేస్తున్నట్లు కూడా ఆయన ప్రకటించారు. ప్రధాని మోడీ పెలుడు ఘటనపై స్పందించారు. మృతుల కుటుంబాలకు 2 లక్షలు, గాయపడిన వారికి 50 వేల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.వివరాలకు సంబంధించి ముండతికోడ్‌కు చెందిన సతీసన్ అనే వ్యక్తి నడుపుతున్న ఈ కేంద్రంలో, తిరువంబడి దేవస్థానం నిర్వహించే నమూనా ప్రదర్శన, ప్రధాన త్రిస్సూర్ పూరం బాణాసంచా ప్రదర్శన రెండింటికీ అవసరమైన బాణాసంచా సామాగ్రిని ఐదు టెంట్లలో నిల్వ చేశారు. పూరం కోసం సన్నాహాలు జరుగుతున్న సమయంలో జరిగిన ఈ పేలుడు సమయంలో 40 మందికి పైగా కార్మికులు ఉన్నారని తెలుస్తోంది. కొనసాగుతున్న పేలుళ్లు, దట్టమైన పొగ కారణంగా సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. తీవ్రంగా గాయపడిన వారిని త్రిస్సూర్ మెడికల్ కాలేజ్ ఆసుపత్రిలో చేర్చారు. సమీపంలోని అన్ని ఆసుపత్రులను పూర్తి అప్రమత్తంగా ఉంచాలని ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ్ ఆదేశించారు. అయితే ఈ పేలుడుకు గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఆధునిక పాలనపై అధ్యయనం

**మొదటిపేజీ తరువాయి**

సింగపూర్‌లో అమలవుతున్న సమర్థవంతమైన పాలనా నమూనాలను పరిశీలించి, వాటిని రాష్ట్ర అభివృద్ధికి అన్వయించుకునే దిశగా ఈ పర్యటన ఉపయోగపడనుంది. ఈ పర్యటనలో మంత్రులు అచ్చెన్నాయుడు, పి. నారాయణ, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్ధన్ రెడ్డి, సత్యకుమార్ యాదవ్, వంగలపూడి అనిత, నాదెండ్ల మనోహర్ పాల్గొంటున్నారు. మంగళవారం ఉదయం సింగపూర్ చేరుకున్న మంత్రుల బృందానికి అక్కడి తెలుగు సంఘం ఘన స్వాగతం పలికింది. స్థానిక తెలుగు అసోసియేషన్ ప్రతినిధులు వారిని ఆత్మీయంగా ఆహ్వానించారు. సింగపూర్‌లో ఆధునిక పరిపాలనా విధానాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పట్టణ ప్రణాళిక, ప్రజా సేవల నిర్వహణ వంటి అంశాలను మంత్రుల బృందం అధ్యయనం చేయనుంది. అలాగే సింగపూర్ ప్రభుత్వ భాగస్వామ్యంతో రూపొందిన సింగపూర్-ఏపీ జాయింట్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ వరల్డ్ క్లాస్ (అవగాహన ఒప్పందం కింద శిక్షణ కార్యక్రమాల్లో కూడా పాల్గొననున్నారు. ఈ ఒప్పందంలో భాగంగా సింగపూర్ పాలన నమూనా, రాజకీయ జవాబుదారీతనం, నేషన్ ఫస్ట్ వంటి నాయకత్వ సూత్రాలపై నిర్వహించే ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ కార్యక్రమంలో మంత్రులు పాల్గొననున్నారు. ఈ పర్యటన ద్వారా రాష్ట్ర పరిపాలనలో కొత్త మార్పులు, ఆధునిక విధానాల అమలు దిశగా కీలక నిర్ణయాలు వెలువడే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# ముగిసిన ప్రచారం

## తమిళనాడులో -బెంగాల్‌లో తొలి దశకు కూడా..

న్యూఢిల్లీ : ఐదు అసెంబ్లీలకు ఎన్నికల్లో భాగంగా తమిళనాడులో మంగళవారం సాయంత్రం 6 గంటలతో ప్రచార పర్వం ముగిసింది. అలాగే, పశ్చిమ బెంగాల్‌లోని తొలి దశకు కూడా మంగళవారం సాయంత్రంతో ప్రచారం ముగిసింది. వీటికి ఈ నెల 23న ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ ఓటింగ్‌కు అనుమతిస్తారు. ఎన్నికలకు 48 గంటలు ముందు ప్రచారాన్ని తప్పనిసరిగా ముగించాలనే విషయం తెలిసిందే. తమిళనాడులోని మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు గురువారం ఒకే దశలో ఎన్నికలు జరగనున్నాయి. డిఎంకె, అన్నాడిఎంకె వాటి మిత్రపక్షాల మధ్య పోటీ ప్రధానంగా ఉంది. ప్రముఖ సినీ నటుడు విజరు పార్టీ టివికె ప్రభావం ఎంత ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది. 4 వేల మందికి పైగా అభ్యర్థులు బరిలో ఉన్నారు. 5.73 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అలాగే, బెంగాల్‌లో గురువారం తొలిదశలో 152 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. మిగిలిన 142 స్థానాలకు రెండో దశలో ఈ నెల 29న ఎన్నికలు జరగున్నాయి. దీంతో ఐదు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటింగ్ ప్రక్రియ ముగిస్తుంది. మే 4న ఫలితాలను ప్రకటించనున్నారు. ఇప్పటికే అస్సాం, పుదుచ్చేరి, కేరళలో ఓటింగ్ ముగిసిన సంగతి తెలిసిందే.

# ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తారా..?

**ఉద్యోగ సంఘ నేత వెంకట్రామిరెడ్డిని డిస్మిస్ చేసిన సర్కారు... మండిపడ్డ జగన్**

**హామీలు నెరవేర్చలేక భయంతోనే చంద్రబాబు కక్ష సాధింపు చర్యలు అంటూ ఆగ్రహం**

**అశోక్ బాబు విషయంలో ఓ నీతి, ఇతరులకు మరో నీతా అని ప్రశ్న**

**ఏప్రిల్ 21 (రిపబ్లిక్ న్యూస్):**
ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు కాకర్ల వెంకట్రామిరెడ్డిని సర్వీసు నుంచి తొలగించడంపై వైసీపీ అధినేత జగన్ తీవ్రంగా స్పందించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అడిగినందుకే ప్రభుత్వం కక్ష సాధించిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు భయంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు.ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ డీఏలు, పీఆర్సీ, ఐఆర్ వంటివి అమలు చేయాలని కోరడమే వెంకట్రామిరెడ్డి చేసిన నేరమా అని జగన్ ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, ప్రశ్నించే గొంతుకలను 'రెడ్ బుక్' రాజ్యాంగంతో అణిచివేయాలని చూస్తున్నారని విమర్శించారు. గతంలో సీఎం స్థాయిలో అసెంబ్లీలో అబద్ధాలు చెప్పారని ఓ సీఐ బాధపడితే, ఆయన్ను కూడా ఉద్యోగం నుంచి తొలగించడం చంద్రబాబు నిరంకుశ పాలనకు నిదర్శనమని అన్నారు.
గతంలో ఏపీ ఎన్జీవోస్ అధ్యక్షుడిగా ఉన్న అశోక్ బాబు, ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూనే కర్ణాటకలో బీజేపీకి వ్యతిరేకంగా ప్రచారం చేసినప్పుడు ఆయనపై ఎందుకు చర్యలు తీసుకోలేదని జగన్ నిలదీశారు. తమ వారికి ఒక న్యాయం, ఇతరులకు మరో న్యాయమా అని ప్రశ్నించారు.ఎన్నికల ముందు ఊదరగొట్టిన సూపర్ సిక్స్, 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి వంటి హామీలను రెండేళ్లు గడిచినా నెరవేర్చలేదని జగన్ విమర్శించారు. వాలంటీర్ల వ్యవస్థను రద్దు చేసి వారిని రోడ్డున పడేశారని, సచివాలయ ఉద్యోగులపై ఒత్తిడి పెంచి వారి మరణాలకు కారణమయ్యారని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రభుత్వం తప్పులు చేస్తోంది కాబట్టే, ప్రశ్నించే వారికి భయపడుతోందని జగన్ తన ప్రకటనలో పేర్కొన్నారు

# ఎన్‌డిఎకు ఓటేయండి

**మొదటిపేజీ తరువాయి**

గొప్ప చరిత్ర, సాంస్కృతిక వారసత్వం ఉంది. ఒకప్పుడు చెన్నై ప్రధాన కేంద్రంగా సినీ పరిశ్రమ, ఉద్యోగ అవకాశాలు విస్తారంగా ఉండేవి. నా వివాహం కూడా ఇక్కడే జరిగింది. ఈ నగరంతో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. ఏపీజే అబ్దుల్ కలాం, ఎంఎస్ స్వామినాథన్, అన్నాదురై వంటి మహానుభావులు తమిళనాడులో జన్మించారు. దేశానికి గొప్ప మేధావులను ఈ రాష్ట్రం అందించింది. కానీ, ప్రస్తుతం చెన్నైలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి దెబ్బతింది. మహిళలపై నేరాలు సుమారు 59 శాతం మేర పెరిగాయి. కస్టోడియల్ డెత్ కేసులూ పెరిగాయి. నకిలీ మద్యం ఘటనలు ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయి. చెన్నై ఇన్‌ఫ్రాస్టక్చర్‌లో పెద్దగా మార్పు కనిపించడం లేదు. 1995 నుంచి చాలా రోడ్లు అలానే ఉన్నాయి. వర్షాలు పడితే నగరంలో రోడ్లు మునిగిపోతున్నాయి. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదు. ?తమిళనాడుకు కేంద్రం నుంచి సమృద్ధిగా నిధులు వచ్చాయి. చెన్నై సెంట్రల్ రైల్వేస్టేషన్‌కు ఎంజీ రామచంద్రన్ పేరు పెట్టింది కేంద్ర ప్రభుత్వమే. ?హైస్పీడ్ రైలు ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రకటించారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్రాభివృద్ధికి గేమ్ ఛేంజర్‌గా మారుతాయి. ప్రకాశవంతమైన భవిష్యత్, మంచి ఉద్యోగ అవకాశాలు కావాలంటే ప్రజలు ఈసారి జాగ్రత్తగా, తెలివిగా ఓటు వేయాలి. డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో విజయవంతంగా కొనసాగుతోంది. కేంద్ర, రాష్ట్ర సమన్వయం ఉంటే అభివృద్ధి వేగంగా జరుగుతుంది. కేవలం రాజకీయ కారణాలతో ప్రధాని మోదీకి వ్యతిరేకంగా వెళ్లకూడదు. రాజకీయ లాభాల కోసం రాష్ట్రానికి నష్టం చేయడం సరైంది కాదు. అన్ని రాష్ట్రాలు కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉంది. ప్రధాని మోదీకి సహకరించి దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలి. పార్లమెంట్‌లో డీలిమిటేషన్ బిల్లు, మహిళా రిజర్వేషన్ బిల్లులను కాంగ్రెస్, డీఎంకే పార్టీలు అడ్డుకున్నాయి. మహిళలకు రావాల్సిన ప్రాతినిధ్యాన్ని అడ్డుకుని ద్రోహం చేశాయి. దక్షిణాది రాష్ట్రాలకు లెక్కల ప్రకారం సీట్లు తగ్గుతాయని ప్రచారం జరుగుతోంది. కానీ వాస్తవానికి సీట్లు పెరుగుతాయి. బిల్లులో స్పష్టంగా సీట్ల పెంపు గురించి పేర్కొన్నారు. తమిళనాడులో ప్రస్తుతం 39 సీట్లు ఉండగా.. 59కి పెరిగే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోనూ పార్లమెంట్ సీట్లు పెరుగుతాయి. డీలిమిటేషన్ పక్రియలో ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగదు. సమతుల్యమైన ఫార్ములాతోనే సీట్ల పునర్విభజన జరుగుతుంది. కానీ ప్రస్తుత జనగణన ఆధారంగా చూస్తే దక్షిణాది రాష్ట్రాలు వెనుకపడే ప్రమాదం ఉంది. ఆర్థిక సంస్కరణల వల్లే దక్షిణాది రాష్ట్రాలు అభివృద్ధిలో ముందంజలో ఉన్నాయి. పర్ క్యాపిటా ఆదాయం గణనీయంగా పెరిగింది. నేను కూడా ద్రవిడ వ్యక్తినే. దక్షిణాది అభివృద్ధి పట్ల నాకు ప్రత్యేక దృష్టి ఉంది. ??ముందుచూపు ఉన్న నాయకుడు ప్రధాని నరేంద్ర మోదీ. దేశాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లే విజనరీ లీడర్ మోదీ. ఈసారి ఎన్నికల్లో ఎన్డీయేకే మద్దతు తెలుపుదాం' అని చెప్పుకొచ్చారు. కేంద్రంలో మోదీ నేతృత్వంలో బలమైన ప్రభుత్వం అధికారంలో ఉంది. కేంద్రం ఉదారంగా నిధులు ఇస్తున్నప్పుడు వినియోగించుకోవాలి కదా. సంక్షేమ కార్యక్రమాల కోసం చెన్నైకి కేంద్రం రూ.14 లక్షల కోట్లు ఇచ్చింది. కేంద్ర నిధులను దారి మళ్లించడం సమంజసమా అని చంద్రబాబు ప్రశ్నించారు.

# బస్సులు బంద్

**మొదటిపేజీ తరువాయి**

సమ్మె అనివార్యమని నిర్ధారణ కావడంతో హడావిడిగా మంగళవారం మధ్యాహ్నం నాలుగు శాఖల ఐఏఎస్ అధికారులతో కమిటీని ఏర్పాటు చేస్తూ జీవో 66 విడుదల చేసింది. ఈ కమిటీలో ఐఏఎస్ అధికారులు వికాస్‌రాజ్, దానకిషోర్, సందీప్‌కుమార్ సుల్తానీయా, ఎండీ వై నాగిరెడ్డి ఉన్నారు. వీరు ఆర్టీసీ కార్మిక సంఘాలను సచివాలయంలో చర్చలకు రావాలని ఆహ్వానించారు. జేఏసీలోని కార్మిక సంఘాలతో పాటు సమ్మెకు మద్దతు తెలుపుతున్న టీజీఎస్‌ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్, టీఎమ్‌యూ (అశ్వత్థామరెడ్డి), ఐఎన్‌టీయూసీ సంఘా లు కూడా చర్చలకు వెళ్లాయి. కమిటీ నూతనంగా ఏర్పడినందున సమస్యల్ని అధ్యయనం చేసేందుకు తమకు నాలుగు వారాల సమయం కావాలని ఐఏఎస్‌ల కమిటీ కోరింది. ఈ ప్రతిపాదనను జేఏసీతో పాటు కార్మిక సంఘాలన్నీ తీవ్రంగా వ్యతిరేకించాయి. తమ డిమాండ్లు కొత్తవేం కాదని తేల్చిచెప్పాయి. సమ్మెను నిర్వీర్యం చేసే కుట్రగా పేర్కొన్నాయి. మంగళవారం అర్ధరాత్రి మొదటి డ్యూటీ నుంచే కార్మికులంతా సమ్మెలోకి వెళ్తున్నట్టు ఆర్టీసీ జేఏసీ ప్రకటించింది. ఆర్టీసీ కార్మికులు తప్పనిసరి పరిస్థితుల్లోనే సమ్మెకు వెళ్తున్నారనీ, తమ 32 డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు పోరడ తామని టీజీఎస్‌ఆర్టీసీ జేఏసీ చైర్మెన్ ఈదురు వెంక న్న, వైస్‌చైర్మెన్ ఎమ్ థామస్‌రెడ్డి స్పష్టం చేశారు.

**ఉద్దేశపూర్వక జాప్యం**

బీఆర్ఎస్ హయాంలో ఆర్టీసీ కార్మికులు 53 రోజులు సమ్మె చేసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ కార్మికుల పోరాటానికి మద్దతు తెలిపింది. అధికారంలోకి వస్తే ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చి రెండున్నరేండ్లు దాటినా, ఇప్పటికీ ఆర్టీసీ కార్మికుల ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదు. దీనిపై కార్మిక సంఘాల వివిధ రూపాల్లో అనేక ఆందోళనలు చేపట్టాయి. సంస్థలో ఇప్పటికీ ఆనాటి కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన యూనియన్ల రద్దు ఉత్తర్వులే అమల్లో ఉన్నాయంటూ యాజమాన్యం కార్మికశాఖ వద్ద జరిగే చర్చలకు కూడా హాజరుకాలేదు. అనివార్యంగా ఆర్టీసీ కార్మికుల సమ్మెబాట పట్టాల్సి వచ్చింది.

**ప్రయాణీకులకు ఇబ్బందులు**

ఆర్టీసీ కార్మికుల సమ్మెతో రాష్ట్రంలో పల్లెవెలుగు నుంచి రాజధాని ఎక్స్‌ప్రెస్ బస్సుల వరకు నిలిచి పోనున్నాయి. దాదాపు 10వేల బస్సుల డిపోలకే పరిమితం అవుతున్నాయి. ఆర్టీసీలోని అద్దె బస్సుల సిబ్బంది కూడా సమ్మెకు సంఘీభావంగా విధులు బహిష్కరిస్తున్నట్టు ప్రకటించారు. సమ్మెతో రాష్ట్రంలో సామాన్య ప్రజలకు రవాణా కష్టాలు తప్పవు.

97 డిపోల్లో..10 వేల బస్సులు

రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీకి 97 డిపోల్లో 10 వేల బస్సులు ఉన్నాయి. వీటిలో దాదాపు 3,500 అద్దె బస్సులు ఉన్నాయి. సంస్థలో 39 వేల మంది కార్మికు లు, ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ బస్సులు రోజుకు 36 లక్షల కిలోమీటర్ల మేర ప్రయాణం చేస్తున్నాయి.

**సమస్యల పరిష్కారానికి సానుకూలం: మంత్రి పొన్నం**

తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారంపై తమ ప్రభుత్వం సానుకూలంగా ఉందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ విషయంలో నిర్ణయాలు తీసుకోవడంలో కొంత జాప్యం జరిగిందని



అంగీకరించారు. ఆర్టీసీ కార్మికులు లేవనెత్తిన అన్ని అంశాలను పరిశీలించేందుకు నలుగురు ఐఏఎస్ అధికారులతో ప్రత్యేకంగా కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఆర్టీసీ ప్రతినిధులంతా ఆ కమిటీకి సమస్యలు విన్నవిస్తే, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తాను అధికారుల దగ్గర చర్చించి పరిష్కరిస్తామని చెప్పారు.

**కమిటీ ఏర్పాటు**

ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నియమించిన కమిటీలో రవాణా, రహదారులు భవనాల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి చైర్మన్‌గా వ్యవహరిస్తారు. కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఆర్థికశాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సభ్యులుగా, టీజీఎస్‌ఆర్టీసీ వైస్ చైర్మెన్ మేనేజింగ్ డైరెక్టర్ మెంబర్ కన్వీనర్‌గా ఉంటారు.

**స్పష్టమైన హామీ ఇవ్వలేదు : ఎస్‌డబ్ల్యూఎఫ్**

ప్రభుత్వం నియమించిన ఐఏఎస్‌ల కమిటీ ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారంపై స్పష్టమైన హామీ ఇవ్వలేక పోయిందని టీజీఎస్‌ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) ప్రధాన కార్యదర్శి వీఎస్ రావు తెలిపారు. సమ్మెకు తాము సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని స్పష్టంచేశారు.

# చర్చలకు ఇరాన్ నో

**మొదటిపేజీ తరువాయి**

హోర్ముజ్ జలసంధిని దిగ్బంధించడం ద్వారా కాల్పుల విరమణ ఒప్పందాన్ని అమెరికా ఉల్లంఘించిందని ఆరోపించింది. చర్చల నిమిత్తం అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం ఇస్లామాబాద్ చేరుకున్నప్పటికీ ఇరాన్ వైఖరిలో ఎలాంటి మార్పు రాలేదు. తాజా పరిణామాల నేపథ్యంలో కాల్పుల విరమణ ఒప్పందాన్ని పొడిగించే అవకాశాలు కూడా సన్నగిల్లుతున్నాయి. ఇదిలావుండగా పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌కు ఫోన్ చేసి మధ్యప్రాచ్యంలో నెలకొన్న పరిస్థితిపై చర్చించారు. సౌదీ అరేబియా, ఖతార్, టర్కీ దేశాలతో జరిపిన సంప్రదింపుల వివరాలు తెలియజేశారు.

ప్రతినిధి బృందాన్ని పంపడం లేదు : టెహ్రాన్

చైనాకు టెహ్రాన్ ప్రతినిధి బృందాన్ని పంపుతోందంటూ వస్తున్న వార్తలను ఇరాన్ తోసిపుచ్చింది. అధికారికంగా కానీ, అనధికారికంగా కానీ ఇప్పటి వరకూ ఏ ప్రతినిధి బృందం ఇస్లామాబాద్ బయలుదేరలేదని ప్రభుత్వ మీడియా తెలియజేసింది. రెండో విడత చర్చల కోసం ఇరాన్ ప్రతినిధి బృందం ఇస్లామాబాద్ చేరుకున్నదని లేదా బయలుదేరిందని పలు అంతర్జాతీయ, ప్రాంతీయ వార్తాసంస్థలు కథనాలు అంది స్తుండడంతో ఇరాన్ ఈ వివరణ ఇచ్చింది. ఒత్తిడితో చర్చలు జరపలేమని ఇరాన్ అధికా రులు స్పష్టం చేశారు. అమెరికా వైఖరిలో వచ్చే మార్పును బట్టే చర్చలు కొనసాగుతా యని తేల్చిచెప్పారు. కాగా కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సందర్భంగా ఇచ్చిన హామీ లను అమెరికా ఉల్లంఘిస్తే తమ సాయుధ దళాలు సహించబోవని, అత్యంత అప్రమత్తత తో ఉంటాయని, 'నిర్ణయాత్మకడ తక్షణ' స్పందన తెలుపుతాయని ఇరాన్ సీనియర్ సైనిక కమాండర్ మేజర్ జనరల్ అబ్దోల్లహీ హెచ్చరించారు.

బెదిరింపులతో చర్చలా : ఘలీబఫ్ మండిపాటు

బెదిరింపులు, కాల్పుల విరమణ ఒప్పం దం ఉల్లంఘనల ద్వారా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దౌత్యాన్ని నీరుకారుస్తున్నారని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ ఘలీబఫ్ ఆరోపించారు. చర్చలను లొంగుబాటుకు వేదికగా మార్చేందుకు ట్రంప్ ప్రయత్నిస్తు న్నా రని మండిపడ్డారు. ఉద్రిక్తతలు మరింత పెరి గితే యుద్ధభూమిలో మరిన్ని అస్త్రాలు వాడతా మని హెచ్చరించారు. బెదిరింపులకు పాల్పడు తున్న ట్రంప్‌తో చర్చలు ఎలా సాధ్యమని ప్రశ్నిం చారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లం ఘించడమే కాకుండా తమ నౌకల రాకపోక లను అడ్డుకుంటున్నారని ధ్వజ మెత్తారు. లొంగిపోయేలా తమపై ఒత్తిడి తేవడానికి, యుద్ధం తిరిగి మొదలు పెట్టడానికి ఆయన చర్చలను ఓ సాకుగా చూపుతున్నారన్నారు. బెదిరింపుల మధ్య జరిగే చర్చలను ఇరాన్ ఎప్పటికీ అంగీకరించదని చెప్పారు.

చర్చలకు రాకుంటే సమస్యలు తప్పవు : ట్రంప్ బెదిరింపు

'చర్చలకు రండిడలేకుంటే గతంలో ఎన్నడూ చూడని విధంగా సమ స్యలు ఎదుర్కోండి' అని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇరాన్‌ను బెదిరిం చారు. 'ది జాన్ ఫ్రెడరిక్స్ షో'కు ఆయన ఫోన్ ఇంటర్వ్యూ ఇస్తూ చర్చలకు ఇరాన్ వస్తే మంచిదే నని, లేకుంటే గతంలో ఎన్నడూ లేని విధంగా సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఇరాన్ నాయకత్వంతో నేరుగా చర్చలు జరిపేందుకు తాను సిద్ధమేనని ట్రంప్ తెలిపారు. చర్చలు జరిపేందుకు తమ వద్ద సమర్థులైన వ్యక్తులు ఉన్నారని, ఒకవేళ ఇరాన్ ప్రతినిధులు తనను నేరుగా కలవాలని అనుకున్నా అభ్యంతరం లేదని చెప్పారు. ఇదిలావుండగా సామాజిక మాధ్యమ వేదిక ట్రూత్ సోషల్‌లో వరుసగా పోస్టులు పెడు తున్న ట్రంప్ తాజాగా మరో ఆసక్తికరమైన పోస్ట్ పెట్టారు. ఇరాన్‌కు చెందిన వందలాది చమురు నౌకలు అమెరికా వైపు వస్తున్నాయని దాని సారాంశం. అమెరికాకు బయలు దేరాలని ఇరాన్ నాయకత్వమే నౌకలకు సూచించిందని, అవి టెక్సాస్, లూసియానా, అలస్కా నగరాలకు చేరుకునే అవకాశం ఉన్నదని ఆయన రాసుకొచ్చారు. యుద్ధంపై తప్పుడు వార్తలు రాస్తున్నా యంటూ కొన్ని అమెరికా వార్తా సంస్థలపై ట్రంప్ మండిపడ్డారు. అమెరికా సైనిక కార్యకలాపాలు బాగానే కొనసాగుతున్నా యంటూ దళా లను ప్రశం సించారు. ఇరాన్‌తో ఒప్పందం కుదిరే వరకూ నౌకల రాక పోకలపై దిగ్బంధం కొనసాగు తుందని ట్రంప్ చెప్పారు.

శాంతి చర్చలకు సిద్ధంకండి : చైనా సూచన

తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం గడువు బుధవారం ముగుస్తున్న దృష్ట్యా అన్ని పక్షాలు శాంతి చర్చలకు సిద్ధం కావాలని చైనా సూచించింది. 'ప్రస్తుత పరిస్థితి కీలక దశలో ఉంది. అది శాంతి, యుద్ధం మధ్య ఊగిస లాడుతోంది. ఈ తరుణంలో అన్ని పక్షాలు చిత్తశు ద్ధిని ప్రదర్శించాల్సిన అవసరం ఉంది. రాజకీయ పరిష్కారానికి కట్టుబడి ఉండాలి. కాల్పుల విరమణ ఒప్పందాన్ని పొడిగించి చర్చలు కొనసాగించాలి' అని చైనా విదేశాంగ ప్రతినిధి గుయో జియాకన్ తెలిపారు. హోర్ముజ్ జలసంధిని తెరవాలని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఇప్పటికే సూచించారు.

దిగ్బంధాన్ని తప్పించుకొనిడ

హోర్ముజ్ జలసంధి వద్ద ఇరాన్ నౌకల రాకపోకలపై అమెరికా దిగ్బంధాన్ని విధించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఆ ఆంక్షలను దాటుకొని ఇరాన్‌కు చెందిన ఓ ట్యాంకర్ తిరిగి తమ జలాలలో ప్రవేశించిం దని తెలుస్తోంది. ఇరాన్ నుంచి ఇండోనేషియాకు గత నెలలో 20 లక్షల బ్యారళ్ల చమురుతో ఓ నౌక బయలుదేరింది. చమురును మరో ట్యాంకర్‌లోకి బదిలీ చేసిన తర్వాత తిరిగి వెనక్కి బయలు దేరింది. అమెరికా దిగ్బంధాన్ని దాటుకొని విజయవం తంగా ఇరాన్ జలాల్లోకి ప్రవేశించింది. ఇది ఒక గొప్ప విజయమని ఇరాన్ తెలిపింది. అయితే ఈ ఘటనపై అమెరికా ఇంకా స్పందించలేదు.

హోర్ముజ్‌ను దాటిన పది భారత నౌకలు

హోర్ముజ్ జలసంధిలో నిలిచిపోయిన పది భారత నౌకలు సురక్షితంగా దానిని దాటా యి. భారత నౌకలు హోర్ముజ్‌ను దాటి బయటికి వచ్చేందుకు వీలు కల్పించా లంటూ ఇరాన్ అధికారులతో చర్చలు జరుపుతున్నామని విదేశాంగ శాఖ తెలిపింది. హోర్ముజ్‌ను దాటేందుకు ప్రయత్నించిన రెండు భారత నౌకలపై ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. ఈ ఘటన తర్వాత విదేశాంగ శాఖ అప్రమత్తమైంది. 'ఇరాన్ రాయబారిని పిలిపించాం. విదేశాంగ కార్యదర్శితో ఆయన సమావేశమయ్యారు. దాడి గురించి తమ అధికారులకు తెలియజేస్తానని రాయబారి చెప్పారు' అని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ విలేకరులకు చెప్పారు. కాగా మన దేశానికి చెందిన మరో 14 నౌకలు ఇంకా హోర్ముజ్‌లోనే ఉన్నాయి.

# రాజకీయ హత్యలకు డెన్‌గా వైసిపి

**మొదటిపేజీ తరువాయి**

ఐదేళ్ల అధికారాన్ని అడ్డుపెట్టుకొని దోచుకోవడం, దాచుకోవడమే జగన్ పార్టీ చేసిందని విమర్శించారు. మంగళవారం అమరావతి వేదికగా మంత్రి పార్థసారథి మీడియాతో మాట్లాడారు. చీకట్లో చంపడం.. పగలు వెళ్లి పరామర్శించడం వైసీపీ నేతలకు అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు.
పెద్ద దస్తగిరి ఇంట్లో వందల కోట్ల విలువ చేసే డాక్యుమెంట్లు దొరికాయని మంత్రి కొలుసు పార్థసారథి ప్రస్తావించారు. జగన్ మేనమామ, మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కుటుంబ సభ్యుల పేరు మీద ఉన్న ఆస్తుల డాక్యుమెంట్లు, హత్యకు గురైన పెద్ద దస్తగిరి ఇంట్లో ఎలా లభించాయని ప్రశ్నించారు. హత్యకు గురైన పెద్ద దస్తగిరి.. కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డికి అత్యంత ముఖ్యుడని చెప్పుకొచ్చారు. ఆస్తులు, అధికారం కోసం వైసీపీ నేతలు ఎంతకైనా దిగజారుతారని విమర్శించారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య నుంచి, పెద్ద దస్తగిరి హత్య వరకు వైసీపీ ఒకే తరహా నాటకమాడుతోందని ఎద్దేవా చేశారు. పెద్ద దస్తగిరి హత్యకు ప్రధాన కారకులైన వారు.. ఇప్పుడు మొసలికన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. వైసీపీ నేతలు చేసిన పాపాలను ప్రజలు క్షమించరని హెచ్చరించారు. వైసీపీని ఒక రాజకీయ పార్టీగా ప్రజలు చూడటం లేదని.. రాజకీయాల్లో కొనసాగే అర్హత ఆ పార్టీకి లేదని మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన ధనదాహం, అధికారదాహానికి ఎవరు అడ్డొచ్చినా తల్లైనా, చెల్లైనా, బాబాయ్ అయినా ఎవరైనా ఒకటేనని ఎద్దేవా చేశారు. జగన్ క్రిమినల్ రాజకీయాలు చేస్తున్నారనే విషయాన్ని.. వైసీపీ కార్యకర్తలు ఇప్పటికైనా ఆలోచించాలని అన్నారు. పెద్ద దస్తగిరి హత్య, బాబాయ్ హత్య, జగన్ కారు చక్రాల కింద నలిగిన కార్యకర్త ఇలా ఎన్నో ఉదాహరణలు జగన్ నైజాన్ని బహిర్గతం చేస్తున్నాయని తెలిపారు. జగన్ సన్నిహితుడు నిత్యానంద రెడ్డి సొంత పార్టీకి చెందిన దస్తగిరిని హత్య చేయటం జగన్ స్వార్థాన్ని తెలుపుతోందన్నారు. తాడేపల్లిలో తనకున్న అనుబంధంలో భాగంగానే దస్తగిరి హత్య జరిగిందని ఆరోపించారు. హింసా రాజకీయాలు నడిపే వారికి రాష్ట్రంలో చోటు లేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి.. వైసీపీకి ఏపీలో చోటు లేకుండా చేయాలని మంత్రి సూచించారు.

# మహిళా బిల్లుపై ఎన్డీఏ వైఫల్యం

## ప్రతిపక్షాల ఐక్యతకు మహిళా కాంగ్రెస్ ప్రశంస

### డి-లిమిటేషన్‌తో ముడిపెట్టవద్దని డిమాండ్ వర్షాకాల సమావేశాల్లో కీలక పోరాటానికి సిద్ధం

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 21)**
మహిళా రిజర్వేషన్ బిల్లుపై కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం విఫలమైందని, ప్రతిపక్షాల ఐక్యత మాత్రం విజయవంతమైందని కర్నూలు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి మీసాల సుమలత పేర్కొన్నారు. మంగళవారం కర్నూలులోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం, కళా వెంకట్రావు భవనం నుండి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, ప్రతిపక్షాల ఐక్యతను చూసి ఎన్డీఏ పక్షాలు అవాక్కయ్యాయని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును డి-లిమిటేషన్ ప్రక్రియతో ముడిపెట్టడం అనేది మహిళల హక్కులను ఆలస్యం చేసే ప్రయత్నమని విమర్శించారు. 2023లో తీసుకువచ్చిన మహిళా రిజర్వేషన్ చట్టానికి తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేసిన సుమలత, ఆ బిల్లును ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2010లో యూపీఏ ప్రభుత్వ హయాంలోనే రాజ్యసభలో మహిళా బిల్లు ఆమోదం పొందిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ఇక రానున్న జూలైలో జరిగే వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో ప్రజలకు నష్టం కలిగించే బిల్లులను అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు ప్రతిపక్షాలు వ్యతిరేకం కాదని, కానీ మహిళల హక్కులను హరించే విధానాలను మాత్రం ఖండిస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అక్తర్ బీ, తహేరాబీ, ముంతాజ్, జాఫర్ బీ, కర్రెమ్మ, నారాయణ, రాముడు తదితరులు పాల్గొన్నారు




# ఆలూరు నియోజకవర్గ త్రాగునీటి కష్టాలను తీర్చండి



### -ఎమ్మెల్యే బుసినే వీరుపాక్షి

**చిప్పగిరి, ఏప్రిల్ ,21,( రిపబ్లిక్ న్యూస్ )** ఆలూరు నియోజకవర్గం త్రాగునీటి కష్టాలను వెంటనే తీర్చాలని ఆలూరు ఎమ్మెల్యే బుసినే వీరుపాక్షి మంగళవారం అంబేద్కర్ సర్కిల్ నందు ఖాళీ బిందెలతో, నిరసన కార్యక్రమం నిర్వహించారు, ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం లో ముఖ్యంగా ఆలూరు నందు 25 రోజులకు ఒకసారి నీళ్లు వదులు తున్నారని, ఆలూరు నియోజకవర్గం ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, నేను డి ఆర్ సి మీటింగ్ మరియు జిల్లా పరిషత్ మీటింగ్ మరియు కలెక్టర్ కు మా నియోజకవర్గ ఉన్న నీటి సమస్యను పలుమార్లు విన్న వించడం జరిగిందని, కానీ ఏ అధికారి నియోజకవర్గంలో ఉన్న నీటి సమస్యను తీర్చలేక పోయారని, ఇలాగే ప్రజలను ఇబ్బంది పెడితే నీటి ఉద్యమం కూడా చేపడతానని, ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ ప్రజలను పట్టించుకోవడంలేదని వారు ఇసుక దోపిడీ, మట్టి దోపిడీ కే దోచుకోవ డానికే సరిపోయా రని, రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని, కొట్టాల గ్రామంలో ఎంపీపీ నిధులతో ఆరు లక్షలు తీర్మానం ఎప్పుడో చేశామని దానిని ప్రక్కన పెట్టారని, గ్రామ ప్రజలను చాలా ఇబ్బందులు పెట్టారని ఆ నిధులతో తాగునీటి కష్టాలు ఎప్పుడో తీరేవని, బోరు సొంతంగా ఏపించామని చెబుతున్నారని కానీ అది అబద్ధమని, కొల్లి బొల్లి మాటలు చెబితే ప్రజలు నమ్మరని, ఆలూరు నియోజకవర్గంలో అన్ని గ్రామంలో తాగునీటి సమస్య తీర్చే వరకు ఈ ఉద్యమం ఆగదని తెలిపారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైయస్సార్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# రాత్రివేళల్లో కర్నూలులో కట్టుదిట్టమైన పోలీసింగ్

### నేరాలపై కఠిన నిఘా

### డ్రోన్లు, ఫుట్ పట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలతో పోలీసుల స్పెషల్ డ్రైవ్

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 21)**
కర్నూలు పట్టణంలో రాత్రివేళల్లో భద్రతను మరింత బలోపేతం చేసేందుకు పోలీసులు కట్టుదిట్టమైన విజిబుల్ పోలీసింగ్ చేపట్టారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు రాత్రి నుండి తెల్లవారుజాము వరకు ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ ప్రధాన లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సిఐ మారుతి శంకర్ ఆధ్వర్యంలో నగరంలోని ముఖ్య ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. కొండారెడ్డి బురుజు, పాతబస్తీ, రాజ్ విహార్, బళ్లారి చౌరస్తా వంటి ప్రాంతాల్లో పోలీసులు గట్టి నిఘా ఉంచారు. ఈ ఆపరేషన్‌లో 14 బ్లూ కోల్ట్స్ బృందాలు, 4 క్యూఆర్టీ (క్యూఆర్టి) బృందాలు పాల్గొని అనుమానితుల కదలికలను క్షుణ్ణంగా గమనించాయి. ఫుట్ పట్రోలింగ్ నిర్వహిస్తూ ప్రజల్లో భద్రతాభావాన్ని



పెంపొందించేందుకు ప్రయత్నించారు.
ప్రత్యేకంగా రాజ్ విహార్ సెంటర్ వద్ద ఆధునిక ఫింగర్ ప్రింట్ స్కానర్లతో అనుమానితులను తనిఖీ చేసి వారి వివరాలను నమోదు చేశారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకున్నారు.
కోడుమూరు రోడ్ వై జంక్షన్ వద్ద "స్టాప్ అండ్ వాచ్" కార్యక్రమం ద్వారా వాహనాలను తనిఖీ చేశారు. అదనంగా, సైబర్ ల్యాబ్ సిబ్బంది సహకారంతో నైట్ విజన్ డ్రోన్ కెమెరాలను వినియోగించి కీలక ప్రాంతాల్లో నిఘాను మరింత పెంచారు. దండిగేరి ప్రాంతంలో రౌడీ షీటర్ లక్ష్మన్నకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ చర్యలు నేరాలకు అడ్డుకట్ట వేయడంలో కీలక పాత్ర







పోషిస్తాయని పోలీసులు తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరుతూ, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112 / 100కు సమాచారం అందించాలని సూచించారు. ఇలాంటి విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.

# ఆస్తి పన్ను రాయితీలకు ప్రజల నుండి విశేష స్పందన

### 50% వడ్డీ రాయితీ, 5% తక్షణ చెల్లింపు -డిస్కౌంట్‌తో పెరిగిన వసూళ్లు రూ.13 కోట్లకు చేరిన ఆదాయం






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 21)**
ప్రభుత్వం అందిస్తున్న ఆస్తి పన్ను రాయితీలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తున్నట్లు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ తెలిపారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన వివరాలు వెల్లడించారు.
బకాయిలపై 50 శాతం వడ్డీ రాయితీ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్నులను ఒకేసారి చెల్లించే వారికి 5 శాతం రాయితీ ఇవ్వడం వల్ల పన్ను చెల్లింపుల్లో గణనీయమైన పెరుగుదల కనిపిస్తున్నదని చెప్పారు. ఇప్పటివరకు ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సుమారు రూ.13 కోట్ల వరకు వసూళ్లు నమోదైనట్లు పేర్కొన్నారు. నగర అభివృద్ధికి ఆస్తి పన్నులు కీలకమని, ప్రభుత్వం కల్పించిన ఈ రాయితీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రతి పన్ను చెల్లింపుదారు ముందుకు వచ్చి ఈ నెల 30 లోపు తమ బకాయిలను చెల్లించడం ద్వారా నగర అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. పన్నులు చెల్లించేందుకు నగరపాలక కార్యాలయానికి రావాల్సిన అవసరం లేదని, నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.
నగరపాలక సంస్థ నూతన, పాత కార్యాలయాలతో పాటు క్రింది ప్రాంతాల్లో ప్రత్యేక కౌంటర్లు అందుబాటులో ఉన్నాయి:
దండిగేరి, పెద్దపడఖాప (20,21 సచివాలయాలు)
బి.క్యాంపు, అరోరా నగర్ (56,57 సచివాలయాలు)
గురు రాఘవేంద్ర నగర్, రాజీవ్ గృహకల్ప (92,93 సచివాలయాలు)
కల్లూరు వార్డు కార్యాలయం (84,85 సచివాలయాలు)
లక్ష్మీనగర్, జెఎన్ఆర్ నగర్ (61,62 సచివాలయాలు)
సెలవు దినాలతో సహా ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు చెల్లించవచ్చు.

# చైన్ స్నాచింగ్ కేసులో ఒకరి అరెస్ట్ పల్సర్ బైక్ స్వాధీనం

### భవారియా గ్యాంగ్ సభ్యులపై పలు రాష్ట్రాల్లో కేసులు - మరొక నిందితుడి కోసం ప్రత్యేక బృందం

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 21)**
జిల్లాలో వరుసగా జరిగిన చైన్ స్నాచింగ్ ఘటనల్లో పోలీసులకు కీలక విజయము లభించింది. ఇద్దరు నిందితుల్లో ఒకరిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి పల్సర్ మోటార్ సైకిల్‌తో పాటు బంగారు గొలుసు ముక్కను స్వాధీనం చేసుకున్నారు.
ఏప్రిల్ 9వ తేదీ రాత్రి గుత్తి పెట్రోల్ బంక్ సమీపంలోని సాయినాథ్ నగర్‌లో ఇంటి బయట ఫోన్ మాట్లాడుతూ నడుస్తున్న ఒక మహిళ మెడలో నుంచి హెల్మెట్‌లు ధరించిన ఇద్దరు వ్యక్తులు బంగారు గొలుసును లాక్కొని పారిపోయారు. ఈ ఘటనపై క్రైం నెంబర్ 88/2026గా కేసు నమోదు చేశారు. అదే రోజు రాత్రి సంతోష్ నగర్‌లో నాగమణి అనే వృద్ధురాలిపై కూడా ఇదే తరహా దాడి జరిగింది. కత్తి చూపించి గొలుసు లాక్కొనే ప్రయత్నంలో, ఆమె కేకలు వేయడంతో కుటుంబ సభ్యులు బయటకు రావడంతో నిందితులు బైక్‌పై పారిపోతూ అదుపు తప్పి



పడిపోయారు. అక్కడి నుంచి తలోదిక్కుగా పారిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, అక్కడ లభించిన పల్సర్ బైక్, కీప్యాడ్ ఫోన్, బ్యాగ్‌లను స్వాధీనం చేసుకున్నారు. టెక్నికల్ ఆధారాల ఆధారంగా నిందితులు ఉత్తరప్రదేశ్‌లోని షాంలి జిల్లాకు చెందిన భవారియా గ్యాంగ్ సభ్యులు మానవ్, హరి ప్రకాష్‌లుగా గుర్తించారు. ఈ క్రమంలో మానవ్‌ను బాలాజీ నగర్‌లో అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి దొంగిలించిన గొలుసులో 2 గ్రాముల బంగారు ముక్కను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు పంపించారు.
దర్యాప్తులో భాగంగా ఈ ఇద్దరూ ఏప్రిల్ 7న బెంగుళూరుకు చేరుకుని, అక్కడి నుంచి అనంతపురం వచ్చి కొవ్వూరు నగర్‌లో ఏపీ 39 జె ఎస్ 2653 నంబర్ కలిగిన పల్సర్ బైక్‌ను దొంగిలించి కర్నూలులో చైన్ స్నాచింగ్‌లకు పాల్పడ్డట్లు పోలీసులు వెల్లడించారు.
ఇంకా పరారీలో ఉన్న హరి ప్రకాష్‌ను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాన్ని ఉత్తరప్రదేశ్‌కు పంపించారు. ఈ ఇద్దరిపై బెంగుళూరు మరియు పరిసర ప్రాంతాల్లో 16కి పైగా, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో 15కి పైగా కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు తెలిపారు.
ఈ కేసును ఛేధించడంలో సీఐ విక్రమ్ సింహ, ఎస్సై చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సై గోపి, పిసి మురళి, సుబ్బారాయుడు కీలక పాత్ర పోషించారు.

# ఎల్నినో ప్రభావానికి ముందస్తు చర్యలు

### దేవనకొండలో ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం

### :- వ్యవసాయ అధికారి బి ఉషారాణి



**దేవనకొండ ఏప్రిల్ 21( ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**
దేవనకొండ మండలంలో మండల వ్యవసాయ అధికారిణి బి. ఉషారాణి అధ్యక్షతన ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు. రైతులకు ఎదురయ్యే వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకొని సాగు విధానాలపై అవగాహన కల్పించారు. వేసవి కాలంలో లోతుగా దుక్కులు దున్నుకోవడం వల్ల నేలలో ఉన్న చీడపీడల ప్యూప దశలు సూర్యరశ్మికి గురై నశిస్తాయని అధికారులు తెలిపారు. అలాగే నేల ద్వారా వ్యాపించే తెగుళ్లను కూడా ఈ పద్ధతితో నియంత్రించవచ్చని వివరించారు. వాలుకు అడ్డంగా దుక్కులు దున్నడం వల్ల భారీ వర్షాల సమయంలో నేల కోతను నివారించవచ్చని, వర్షపు నీరు నేలలోకి చొరబడి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని చెప్పారు. ఇది ఎండాకాలంలో పంటలకు తేమ అందుబాటులో ఉండేందుకు సహాయపడుతుందని సూచించారు. ఈ సంవత్సరం పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల ఎల్నినో ప్రభావం ఉండే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరించిన నేపథ్యంలో, వర్షపాతం ఆలస్యంగా లేదా తక్కువగా ఉండే అవకాశం ఉందని తెలిపారు.
దీనికి అనుగుణంగా రైతులు నీటి ఎద్దడిని తట్టుకునే, తక్కువ కాలంలో పండే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని సూచించారు. ఎర్ర నేలల్లో ఆముదం, సజ్జ, కొర్ర, కంది వంటి పంటలు అనుకూలమని తెలిపారు. నల్ల రేగడి నేలల్లో అధిక నీరు, పెట్టుబడి అవసరమయ్యే ఉల్లి పంటకు బదులుగా కుసుమ, కంది వంటి పంటలను సాగు చేయాలని సూచించారు. తొలకరి వర్షాలు ఆలస్యంగా వచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ పిఎండిఎస్ విధానాన్ని అనుసరించడం ద్వారా నేల సారవంతత పెరిగి తేమ నిల్వ ఉండే అవకాశం ఉందని వివరించారు. ఈ విధానం ఎల్నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రైతులకు ఉపయోగకరమని తెలిపారు.
అలాగే చీడపీడల నియంత్రణలో రసాయన పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి, ఆవు పేడ, మూత్రం మరియు సహజసిద్ధమైన ఆకులతో కషాయాలు తయారు చేసి పిచికారీ చేయాలని శిక్షణలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఏఓ ఉషారాణి, ఏఈవోలు రంగన్న, అబ్దుల్ సలాం, మల్లికార్జున, ఆర్ఎస్‌కే సిబ్బంది, డీమాట్ బి. రంగస్వామి, ఎం.టి. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# "మేమెంతో మాకు అంత వాటా"

### మహిళా రిజర్వేషన్‌లో వర్గాల వారీ కోటా కోరుతూ నంది విజయలక్ష్మీ డిమాండ్

### 33% రిజర్వేషన్ బిల్లు ఆధిపత్య వర్గాలకే లాభమని విమర్శ

### ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు జనాభా ప్రాతిపదికన ప్రత్యేక కోటా కావాలని డిమాండ్

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 21)**
మహిళా రిజర్వేషన్ విషయంలో సామాజిక న్యాయం పాటించాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మీ స్పష్టం చేశారు. "మేమెంతో మాకు అంత వాటా" అనే నినాదంతో మహిళలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు.
పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందకపోవడంతో ఐక్య వేదిక సభ్యులు కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన నంది విజయలక్ష్మీ, ప్రస్తుతం ప్రతిపాదించిన 33% మహిళా రిజర్వేషన్ బిల్లు కేవలం ఆధిపత్య వర్గాల మహిళలకు మాత్రమే



ప్రయోజనం చేకూరుస్తుందని విమర్శించారు.
దేశంలో ఉన్న మొత్తం మహిళల జనాభాను పరిగణలోకి తీసుకుంటే, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల మహిళలకు తగిన వాటా దక్కేలా ప్రత్యేక కోటా అవసరమని ఆమె అన్నారు. ముందుగా కేంద్ర ప్రభుత్వం వెనుకబడిన వర్గాల జనాభా లెక్కలు (కులగణన) పూర్తి చేయాలని, ఆ తరువాత మహిళలకు కనీసం 50% రిజర్వేషన్ కల్పించి, అందులో వర్గాల వారీగా వాటా ఇవ్వాలని సూచించారు.
నిజంగా సామాజికంగా వెనుకబడిన వర్గాల మహిళల పట్ల చిత్తశుద్ధి ఉంటే, వారి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించే విధంగా చట్టం తీసుకురావాలని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న బిల్లు ఆధిపత్య కులాల మహిళలకు మాత్రమే ఉపయోగపడేలా ఉందని, అలాంటి బిల్లు ఆమోదం పొందకపోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్య వేదికకు చెందిన మహిళా సభ్యులు పాల్గొని తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు.

# వైసిపి కార్యకర్తపై టిడిపి వర్గీయులు దాడి

## దాడిలో గాయపడిన రమణయ్య ను పరామర్శించిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి





**ఓర్వకల్లు ప్రతినిధి, ఏప్రిల్ 21,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**పైబొగులలో వైఎస్సార్సీపీ కార్యకర్త పై టీడీపీ వర్గీయుల దాడిలో గాయపడిన రమణయ్య ను పరామర్శించిన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి గడివేముల మండలం ఒండుట్ల మజరా గ్రామమైన పైబొగులలో వైఎస్సార్సీపీ కార్యకర్త రమణయ్యపై జరిగిన దాడి ఘటనలో గాయపడిన రమణయ్యను నంద్యాల ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో పరామర్శించిన అనంతరం, వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి జిల్లా ఎస్పీని కలిశారు.ఈ సందర్భంగా జరిగిన ఘటనపై పూర్తి వివరాలు తెలియజేసి, దాడికి పాల్పడిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే భూములు కోల్పోయిన రైతులకు న్యాయం జరిగేలా చూడాలని, బాధితులకు రక్షణ కల్పించాలని ఎస్పీని విజ్ఞప్తి చేశారు.ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతూ, బాధిత కుటుంబాలకు వైఎస్సార్సీపీ అండగా ఉంటుందని కాటసాని రామభూపాల్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాణ్యం మాజీ జడ్పీటీసీ సూర్యనారాయణ రెడ్డి ,ఒండుట్ల గ్రామ నాయకులు రవి రెడ్డి, మేఘనాథ్ రెడ్డి ,మంచాలకట్ట అనిల్ కుమార్ రెడ్డి గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కప్పట్రాళ్ల గ్రామంలో 'కరెంటోళ్ల జనం బాట'

## కార్యక్రమం విజయవంతం



**దేవనకొండ ఏప్రిల్ 21 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**
దేవనకొండ మండలం కప్పట్రాళ్ల గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో 'కరెంటోళ్ల జనం బాట' కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఏఈ రవీంద్ర నాయకత్వంలో అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా నిర్వహించారు.గ్రామంలోపర్యటించిన విద్యుత్ శాఖసిబ్బంది ప్రతి వీధిలో ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. విద్యుత్ స్తంభాలు వంగిపోవడం, తీగలు సడలిపోవడం, ట్రాన్స్ఫార్మర్ లోపాలు వంటి సమస్యలను గుర్తించారు. ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సరఫరా అంతరాయాలపై కూడా వివరాలు సేకరించారు. సమస్యలు ఉంటే వెంటనే తమకు తెలియజేయాలని ఏఈ రవీంద్ర సూచించారు.విద్యుత్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. అనధికార కనెక్షన్లు తీసుకోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు.ట్రాన్స్ఫార్మర్‌లకు దగ్గరగా పిల్లలు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే వర్షాకాలం ముందు విద్యుత్ వ్యవస్థను సక్రమంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.
గ్రామస్థుల నుండి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. నాణ్యమైన విద్యుత్ సరఫరాఅందించడం తమ శాఖ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజలతో ప్రత్యక్ష సంబంధం పెంపొందించడం, సమస్యలను వేగంగా పరిష్కరించడం లక్ష్యంగా ఉందని అధికారులు తెలిపారు.గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తూ తమ సమస్యలను అధికారులకు వివరించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది, లైన్ మెన్‌లు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య : హెచ్‌ఎం నజీర్ అహ్మద్



**దేవనకొండ ఏప్రిల్ 21( ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**దేవనకొండ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను పెంచేందుకు దేవనకొండలోఉపాధ్యాయులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల మీదుగా ర్యాలీ చేపట్టి తల్లిదండ్రులకు ప్రభుత్వ విద్యపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా హెచ్‌ఎం నజీర్ అహ్మద్ మాట్లాడుతూ, ప్రభుత్వ బడుల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని తెలిపారు. విద్యతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారిస్తున్నట్లు పేర్కొన్నారు.అదేవిధంగా, విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు అందిస్తున్నట్లు వివరించారు. ఈ సదుపాయాలనుఉపయోగించుకొని పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు.ప్రైవేట్ పాఠశాలలకు అధిక ఫీజులు చెల్లించి ఆర్థికంగా ఇబ్బందులు పడవద్దని సూచిస్తూ, ప్రభుత్వ బడుల్లోనే మెరుగైన విద్య అందుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ ర్యాలీలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని ప్రభుత్వ విద్య ప్రాధాన్యాన్ని ప్రజలకు తెలియజేశారు.ం

# అల్లు అర్జున్ పేరు, ఫొటోల వాడకంపై ఢిల్లీ హైకోర్టు నిషేధం

## ఇటీవలి కాలంలో పర్సనాలిటీ రైట్స్ కోసం కోర్టును ఆశ్రయిస్తున్న పలువురు ప్రముఖులు

**ఏప్రిల్ 21 (రిపబ్లిక్ న్యూస్):**
టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు ఢిల్లీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయన పేరు, ఫొటో, వాయిస్‌తో పాటు ఇతర వ్యక్తిగత గుర్తింపులను ముందస్తు అనుమతి లేకుండా వ్యాపార అవసరాలకు వాడుకోవడంపై న్యాయస్థానం మధ్యంతర నిషేధం విధించింది. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డీప్‌ఫేక్ టెక్నాలజీల ద్వారా అల్లు అర్జున్ ఇమేజ్‌ను దెబ్బతీసేలా వ్యవహరిస్తున్న పలు సంస్థలు, వెబ్‌సైట్లపై కఠిన ఆంక్షలు జారీ చేసింది.ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు, కొన్ని వెబ్‌సైట్లు అక్రమంగా తన ఫొటోలతో కూడిన వస్తువులను విక్రయిస్తున్నాయని, ఏఐ టూల్స్ ద్వారా తన వాయిస్‌ను క్లోన్ చేసి ఫేక్ కాల్స్ సృష్టిస్తున్నారని తెలుపుతూ అల్లు అర్జున్ కోర్టును ఆశ్రయించారు. తన ప్రతిష్ఠను దిగజార్చేలా ఉన్న అసభ్యకరమైన కంటెంట్‌ను కూడా ఆన్‌లైన్‌లో ప్రచారం చేస్తున్నారని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై విచారణ జరిపిన జస్టిస్ తుషార్ రావు గెడెలతో కూడిన సింగిల్ జడ్జి ధర్మాసనం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

# విద్యార్థుల నుంచి లక్షలు వసూలు చేసిన హెచ్‌ఎంపై రగిలిన ఆగ్రహం

## అవార్డు రద్దు చేయాలని విద్యార్థి సంఘాల డిమాండ్ - డీఈఓ కార్యాలయం ముందు భారీ ధర్నా





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 21)**
జిల్లాలోని ఏపీజే అబ్దుల్ కలాం హైస్కూల్ మాజీ ఇంచార్జి హెడ్‌మిస్ట్రెస్ విజయలక్ష్మిపై తీవ్రమైన అవినీతి ఆరోపణలు వెల్లువెత్తడంతో, విద్యార్థి సంఘాలు డీఈఓ కార్యాలయం ముందు ఆందోళనకు దిగాయి. విద్యార్థుల నుంచి అక్రమంగా లక్షల రూపాయలు వసూలు చేసినట్లు ఆరోపిస్తూ పిడిఎస్యు, ఏఐఎస్ఎ, వైయస్సార్‌ఎస్యు, ఏఎస్టిఎస్, ఆర్పిఎస్ఎఫ్, బీసీ సంఘాలు సంయుక్తంగా ధర్నా నిర్వహించాయి.

### ఉచిత విద్య పేరుతో వసూళ్లు?

ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్య అందించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, విజయలక్ష్మి తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపినట్లు విద్యార్థి సంఘాలు ఆరోపించాయి. బెంచీలు, పాఠశాల మరమ్మత్తులు, ఇతర అవసరాల పేరుతో బలవంతంగా డబ్బులు వసూలు చేసినట్లు తెలిపారు.

### స్కాలర్‌షిప్‌లపై కూడా ఒత్తిడి

విద్యార్థులకు ప్రభుత్వం అందించే స్కాలర్‌షిప్‌లను కూడా పాఠశాలకు ఇవ్వాలని ఒత్తిడి తెచ్చినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఒక సంవత్సరం స్కాలర్‌షిప్ మొత్తాన్ని పూర్తిగా పాఠశాల అభివృద్ధి పేరుతో ఇవ్వాలని విద్యార్థులపై ఒత్తిడి తెచ్చినట్లు సంఘాల నాయకులు పేర్కొన్నారు.

### 20-30 లక్షల వరకు అక్రమ వసూళ్లు?

పాఠశాల అభివృద్ధి పేరుతో సుమారు 20 లక్షల నుంచి 30 లక్షల వరకు అక్రమంగా వసూలు చేసినట్లు సంఘాలు ఆరోపించాయి. ఈ ఆరోపణలు నిజమైతే ఇది పెద్ద స్థాయి అవినీతి కేసు అవుతుందని పేర్కొన్నారు.

### "ఉత్తమ ఉపాధ్యాయురాలు కాదు అవినీతి ఉపాధ్యాయురాలు"

ఇలాంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తికి "ఉత్తమ ఉపాధ్యాయురాలు" అవార్డు ఇవ్వడం ఎలా సాధ్యమని విద్యార్థి సంఘాలు ప్రశ్నించాయి. వెంటనే ఆ అవార్డును రద్దు చేయాలని డిమాండ్ డిమాండ్ చేస్తూ, "ఉత్తమ ఉపాధ్యాయురాలు కాదు, ఉత్తమ అవినీతి ఉపాధ్యాయురాలు" అంటూ తీవ్ర విమర్శలు గుప్పించాయి.

### చర్యలు లేకపోవడంపై అసంతృప్తి

ఇప్పటికే ఆధారాలతో ఫిర్యాదు చేసినప్పటికీ అధికారుల నుంచి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. కొంతమంది అధికారులు ఆమెకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని కూడా ఆరోపించారు.

### సస్పెన్షన్, డబ్బుల రీఫండ్ డిమాండ్

విజయలక్ష్మిని వెంటనే సస్పెండ్ చేయాలని, తల్లిదండ్రుల నుంచి వసూలు చేసిన మొత్తం డబ్బును తిరిగి చెల్లించాలని సంఘాలు డిమాండ్ చేశాయి. డిమాండ్లు నెరవేర్చకపోతే విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి డీఈఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

### విచారణకు డీఈఓ హామీ

ఆందోళన అనంతరం డీఈఓను కలిసి వినతిపత్రం అందజేసిన సంఘాల నాయకులకు, పూర్తి స్థాయి విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకుంటామని డీఈఓ హామీ ఇచ్చినట్లు సమాచారం.

# బి.సి. గళం కోసం ఛలో అనంతపురం పోస్టర్ ఆవిష్కరణ

## వైస్సార్సీపీ బి.సి. విభాగం పిలుపు భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలని పిలుపు





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 21)**
వైస్సార్సీపీ బి.సి. గళం కార్యక్రమం భాగంగా నిర్వహించనున్న "ఛలో అనంతపురం" బహిరంగ సభకు సంబంధించిన పోస్టర్‌ను కర్నూలు జిల్లా వైస్సార్సీపీ కార్యాలయంలో ఆవిష్కరించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఈ పోస్టర్ విడుదలైంది.
ఈ సందర్భంగా వైస్సార్సీపీ జిల్లా బి.సి. విభాగ అధ్యక్షుడు రాఘవేంద్ర నాయుడు, ఇతర బి.సి. నాయకులు పాల్గొన్నారు.
ఎస్వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండేళ్లు పూర్తవుతున్నప్పటికీ బి.సి.లకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. టీడీపీ బి.సిల పార్టీ అని చెప్పుకుంటూనే వారి నమ్మకాన్ని ద్రోహం చేసిందని ఆరోపించారు.బి.సి.ల హక్కుల పరిరక్షణ కోసం అనంతపురంలో ఏర్పాటు చేస్తున్న భారీ బహిరంగ సభకు బి.సి.లందరూ పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నగర బి.సి. అధ్యక్షుడు బబ్లు, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుభాష్ చంద్రబోస్, గడ్డం రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి షరీఫ్, లాజర్, ఎస్టీ రవి, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు గొల్ల మధు శేఖర్, రాష్ట్ర విద్యార్థి విభాగ అధికార ప్రతినిధి కటికే గౌతమ్, జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ యాదవ్, ఎస్టీ బాబు, శంకర్, సిరాజ్ పూర్ణ, లక్ష్మణ్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సముద్ర తాబేళ్ల సంరక్షణకు రాష్ట్రస్థాయి కమిటీ..

**ఉత్తర్వులు జారీ చేసిన ఏపీ ప్రభుత్వం**

**సముద్ర తాబేళ్ల సంరక్షణ కోసం రాష్ట్రస్థాయి సమన్వయ కమిటీ ఏర్పాటు**

**సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఏపీ ప్రభుత్వం ఈ నిర్ణయం**

**చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ చైర్మన్‌గా ఈ కమిటీ**

**మత్స్యకారులు, స్వచ్ఛంద సంస్థలు, శాస్త్రవేత్తలకు కమిటీలో చోటు**

**అమరావతి, ఏప్రిల్ 21 (రిపబ్లిక్ న్యూస్):**ఆంధ్రప్రదేశ్‌లో సముద్ర తాబేళ్ల సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. వీటి పరిరక్షణ చర్యలను సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు ఒక రాష్ట్రస్థాయి సమన్వయ కమిటీని ఏర్పాటు చేస్తూ నిన్న ఉత్తర్వులు జారీ చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.గతేడాది డిసెంబర్ 17న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం, అన్ని తీరప్రాంత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తాబేళ్ల సంరక్షణ కోసం ప్రత్యేక యంత్రాంగాలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో, రాష్ట్ర అటవీ దళాల అధిపతి (పీసీసీఎఫ్) సమర్పించిన ప్రతిపాదనలను పరిశీలించిన ప్రభుత్వం, కమిటీ ఏర్పాటుకు ఆమోదం తెలుపుతూ జీవో ఆర్టీ నెం. 45ను విడుదల చేసింది.ఈ కమిటీకి రాష్ట్ర చీఫ్ వైల్డ్‌లైఫ్ వార్డెన్ చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. మత్స్యశాఖ కమిషనర్ మెంబర్ కన్వీనర్‌గా ఉంటారు. వీరితో పాటు అటవీ శాఖ, కోస్టల్ సెక్యూరిటీ గ్రూప్, కోస్ట్ గార్డ్ ఉన్నతాధికారులు సభ్యులుగా ఉంటారు. ముఖ్యంగా, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకునేందుకు మెకనైజ్డ్ బోట్ల యజమానుల సంఘం, సంప్రదాయ మత్స్యకార సంఘాల ప్రతినిధులకు కమిటీలో స్థానం కల్పించారు.వీరితో పాటు తాబేళ్ల సంరక్షణలో అనుభవం ఉన్న ట్రీ ఫౌండేషన్, టర్టిల్ యాక్షన్ గ్రూప్ వంటి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఐఐ), సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సీఎంఎఫ్ఆర్ఐ) నుంచి నిపుణులను కూడా సభ్యులుగా నియమించారు. పర్యావరణ, అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి చర్యలు తీసుకోవాలని పీసీసీఎఫ్‌ను ఆదేశించారు.

# కోడుమూరులో బాల్య వివాహం అడ్డుకున్న అధికారులు



**కోడుమూరు ఏప్రిల్ 21 (రిపబ్లిక్ న్యూస్):**
కోడుమూరు గ్రామంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి గారు పిడి విజయమ్మ వారి ఆదేశాల మేరకు అధికారులు స్పందించడం జరిగింది ఎల్ సి పి ఓ శ్రీలక్ష్మి డి పి సుజాత డి పి ఓ వరలక్ష్మి దేవమ్మ ఐ సి డి ఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి ఓ ఆర్ డబ్ల్యు శ్వేత కీర్తి ఏ ఎస్ ఐ దుర్గాదేవి మహిళా పోలీస్ సుమలత శక్తి టీం మహబూబ్ ఖాన్ ఎంఎస్ భాష కోనేరు ఎన్జీవో మౌనిక ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మునిస్వామి ఏరియా కోఆర్డినేటర్ కమలి సాహెబ్ హెల్త్ సూపర్వైజర్ ఉమాబాయి హెల్త్ సూపర్వైజర్ ప్రభావతి డాక్టర్ శ్రీమంత్ మాదన్న మెడికల్ ఆఫీసర్ సమన్వయంతో అధికారులు అడ్డుకున్నారు
వివరాలు కోడుమూరు గ్రామానికి చెందిన మాదన్న సుజాత గార్ల పుత్రిక మమత వారి మేనత్త కుమారునితో వివాహం పెద్దలు ఈనెల ఆదివారం వివాహం జరిపించాలని నిశ్చయించినారు అధికారులకు సమాచారం రాగా వెంటనే వారు స్పందించారు

**వధువు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్**

అధికారులు వెంటనే స్పందించి వధువు గృహానికి వెళ్లి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది . అమ్మాయికి 18 సంవత్సరాలు పూర్తి అయిన తర్వాతనే వివాహం జరిపించాలని సూచించారు లేనియెడల లక్ష రూపాయల జరిమాణం విధించబడును రెండు సంవత్సరాల జైలు శిక్ష ఉంటుంది వివాహానికి ప్రోత్సహించినవారు పెళ్లి నిర్వహణ మద్దతుదారులు పురోహితులు వంట మనుషులు డెకరేషన్ బ్యాండ్ మేళం వీరందరికీ శిక్ష అర్హులు అని అధికారులు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది

# జిల్లాలో తాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు

**- కలెక్టర్ ఆదేశాలు -ప్రతి 15 రోజులకు నీటి నమూనా పరీక్షలు**

**- ట్యాంకుల శుభ్రతపై ప్రత్యేక దృష్టి - సురక్షిత తాగునీటి సరఫరాపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ**







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 21)**
జిల్లాలో ఎలాంటి తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందస్తుగా అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు సురక్షితమైన తాగునీటిని నిరంతరం అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశించారు.

మంగళవారం పత్తికొండ మండలం కొత్తపల్లి గ్రామంలోని పందికోన రిజర్వాయర్ పరిధిలో ఉన్న మైక్రో ఫిల్టర్ పంప్ హౌస్ మరియు గ్యాస్ క్లోరినేషన్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా త్రాగునీటి శుద్ధి ప్రక్రియ, వాటర్ శాంపిల్ పరీక్షలు, ఫిల్టరేషన్ విధానంపై ఆమె సమగ్రంగా సమీక్షించారు.

మైక్రో ఫిల్టర్ పంప్ హౌస్ నిర్వహణ, రోజువారీ నీటి శుద్ధి సామర్థ్యం, క్లోరినేషన్ ప్రక్రియ అమలు తీరును కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఇసుక ఫిల్టర్లు (సాండ్ ఫిల్టర్స్), కార్బన్ శుద్ధి, సెడిమెంటేషన్ ప్రక్రియ అనంతరం క్లోరినేషన్ ద్వారా నీటిని గ్రామాలకు సరఫరా చేసే విధానాన్ని ఆమె సమీక్షించారు. ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ శుద్ధి ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం పత్తికొండలోని మార్కెట్ యార్డ్ సమీపంలోని ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకును తనిఖీ చేసిన కలెక్టర్, నీటి నాణ్యత, నిర్వహణ విధానాలను పరిశీలించారు. నీటిలో క్లోరిన్ స్థాయిల పరీక్ష విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలిస్తూ, ప్రతి 15 రోజులకు ఒకసారి నీటి నమూనాలను పరీక్షించాలని సూచించారు. ట్యాంకుల శుభ్రతను క్రమం తప్పకుండా నిర్వహించి, క్లోరినేషన్ తేదీలు, శుభ్రపరిచిన తేదీలను తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం 33 సిపిడబ్ల్యూఎస్, 800 పిడబ్ల్యూఎస్, 1200 మినీ పిడబ్ల్యూఎస్, పథకాలు అమలులో ఉన్నాయని తెలిపారు. అదనంగా సుమారు 300 బోర్‌వెల్స్, 1000 హ్యాండ్ పంపులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఎస్డిఎస్ పథకం కింద 53 పనులకు మంజూరు లభించగా, త్వరలో వాటిని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ వ్యయంతో ఎక్కువ మందికి ఉపయోగపడే పనులను గుర్తించి, రూ. 3.5 నుండి 4 కోట్ల వరకు నిధులను కేటాయించే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే బిసి వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో త్రాగునీరు, పారిశుధ్య సమస్యల పరిష్కారం కోసం రూ. 2.3 కోట్ల పనులు ప్రారంభించినట్లు వెల్లడించారు.

అనంతరం పందికోన రిజర్వాయర్‌ను పరిశీలించిన కలెక్టర్, నీటి నిల్వ సామర్థ్యం, ప్రస్తుత నీటి స్థాయిపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో పత్తికొండ ఇంచార్జి ఆర్డీఓ మధుసూదన్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలి

**ఎడపల్లి మంజు డిమాండ్ - ఎస్సీ కమిషన్ కు వినతి పత్రం అందజేత**



**అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 21, (రిపబ్లిక్ న్యూస్):**
నిరుపేదలకు ఇంటి పట్టాలను మంజూరు చేయాలని ఎడబల్లి మందు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అనంతపురం రూరల్ మండలం, రాచానపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బిఎన్ఆర్ కాలనీ ప్రజల 30 ఏళ్ల నాటి ఇంటి పట్టాల సమస్యను చైర్మన్ దృష్టికి తీసుకు వెళ్లారు

**.30 ఏళ్ల నిరీక్షణ:** బిఎన్ఆర్ కాలనీలో నివసిస్తున్న నిరుపేదలు మూడు దశాబ్దాలుగా ఇంటి పట్టాల కోసం పోరాడుతున్నారని, ప్రభుత్వం స్పందించి వారికి వెంటనే పట్టాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మంగళవారం అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్ బాబు గారిని ఎడపల్లి మంజు మర్యాదపూర్వకంగా కలిసి, జిల్లాలోని పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు.

**ఎస్సీ అధికారులకు ప్రాధాన్యత :** జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కార్యాలయాల్లో సీసీలుగా షెడ్యూల్డ్ కులాలకు (ఎస్సీ) చెందిన సీనియర్ అధికారులను నియమించాలని, తద్వారా సామాన్య ప్రజలకు, అధికారులకు మధ్య సమన్వయం పెరుగుతుందని సూచించారు.

**అధికారుల నిర్లక్ష్యం :** జిల్లాలో కొంతమంది అధికారులు ఫోన్ చేసినా స్పందించడం లేదని, ,చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లగా,రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ స్పందించి ఈ విషయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, బిఎన్ఆర్ కాలనీ ప్రజలకు, జిల్లాలోని ఇతర సమస్యలకు న్యాయం జరిగేలాగా చూస్తానని తెలిపారు.అధికారుల పనితీరులో మార్పు రావాలని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, చైర్మన్ ను ఎడబల్లి మంజు కోరారు.

# ఎస్సీ వర్గీకరణ ప్రకారం పదోన్నతుల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి

**ఎం ఈ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లప్ప గారి గంగాధర్**





**అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 21, (రిపబ్లిక్ న్యూస్):**
ఎస్సీ వర్గీకరణ ప్రకారమే పదోన్నతుల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని ఎం ఈ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లప్ప గారి గంగాధర్ డిమాండ్ చేశారు. అంతకుముందు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఎస్సీ కమిషన్ గారిని ఎల్లప్ప గారి గంగాధర్ మిత్రులతో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ ప్రకారం ఎస్సీ ఉద్యోగుల పదోన్నతుల్లో రిజర్వేషన్లను సక్రమంగా వివిధ శాఖలు అమలు చేయడం లేదని అద్వకసి పేరుతో మాదిగలకు రావలసిన అవకాశాలను ఇతర వర్గాలకు బదిలాయిస్తున్నారని కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాకుండా ఉద్యోగ ఉపాధ్యాయ నియామకాల ప్రక్రియలో ఓపెన్ లో సెలెక్ట్ అయిన ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులను ఆయా రిజర్వేషన్ స్థానాల్లో భర్తీ చేసి ఎస్సీ ఎస్టీ మెరిట్ అభ్యర్థులకు అన్యాయం చేస్తున్నారని కమిషన్ చైర్మన్ కె ఎస్ జవహర్ కు విన్నవించారు. ఏపీలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఎస్సీ వర్గీకరణ ప్రకారం ఎస్సీ ఉద్యోగుల పదోన్నతుల్లో రిజర్వేషన్లను సక్రమంగా అమలు చేయాలని మంగళవారం అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేసిన ఎస్సీ కమిషన్ కె ఎస్ జవహర్ గారిని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా స్పందించిన చైర్మన్ ఈ సమస్యను ఏపీ చీఫ్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్తామని తప్పకుండా ఎస్సీ ఉద్యోగ, ఉపాధ్యాయ పదోన్నతుల్లో తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఎస్సీ కమిషన్ చైర్మన్ ఎస్ జవహర్ గారిని కలిసిన వారిలో ఎం ఈ ఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్, జాతీయ కార్యవర్గ సభ్యులు సాకే అమర్నాథ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హనుమంతరావు, జిల్లా అధ్యక్షులు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, అదనపు ప్రధాన కార్యదర్శి నాగరాజ్, ఇతర నాయకులు జగన్ మోహన్ రావు, కుల్లాయప్ప,నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవనమునకు మరమ్మత్తులు చేయాలి

**జిల్లా అధ్యక్షులు పూజారి చెన్నకేశవులు డిమాండ్ -ఎస్సీ కమిషన్ చైర్మన్ కు వినతి పత్రం అందజేత**









**అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 21, (రిపబ్లిక్ న్యూస్):**
నగరంలోని అంబేద్కర్ భవనమునకు మరమ్మతులు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పూజారి చెన్నకేశవులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా
ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ భవనం ప్రారంభించి ఇప్పటికీ 9 సంవత్సరాలు అయినప్పటికీ ఈ భవనం నందు ఇప్పటిదాకా ఎలాంటి మరమ్మత్తులు చేయకపోవడంతో కాంపౌండ్ వాల్ నెర్రెలు విడిచి శిథిలావస్థలో ఉంది. ఈ భవనం ప్రారంభించినప్పటి నుండి ఇప్పటిదాకా పెయింటింగ్ పనులు చేయలేదని తెలిపారు. అందులో భాగంగా జనరేటర్, బాత్రూం మరమ్మత్తులు ఏసీ, కూలర్లు కొనుగోలు చేయాల్సి ఉన్నా ఇంతవరకు ప్రభుత్వాలు మారుతున్నా కూడా అంబేద్కర్ భవనం అభివృద్ధిని ఏ ఒక్క ప్రజా ప్రతినిధి కూడా పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ సందర్భంగా మంగళవారం రాష్ట్ర ఎస్సీ కమిషన్ కలిసి ఈ భవనం సంబంధించిన అనేక అవసరతల గురించి చర్చించారు. ఈ భవనం నందు కులమతాలకతీతంగా అన్ని కులాల వారు పెళ్లిళ్లు, ఫంక్షన్లు చేసుకుంటున్నారు అలాంటి ఈ భవనాన్ని నిర్లక్ష్యం చేయకూడదని తక్షణమే తగిన నిధులు కేటాయించి త్వరితగతిన మరమ్మతులు చేయించి అందరికీ ఉపయోగపడే విధంగా చేయాలని మంగళవారంఅనంతపురం కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ భవనం నందు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ ఎస్ జవహర్ ను తన మిత్రులతో కలిసి వినతి పత్రం అందజేశారు. అంబేద్కర్ భవన మరమ్మతుల పై స్థానిక శాసనసభ్యులు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ కూడా తక్షణమే ప్రత్యేక చొరవ చూపాలని ఈ భవనం త్వరితగతిన పనులు జరుగుటకు కావలసిన నిధులను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కురుగుంట గోవిందు, గడ్డం శ్రీనివాసులు, సి నాగేంద్ర,టీ కరుణ, ఎం చంద్రశేఖర్, టి శ్రీకాంత్, పి కరుణాకర్, ఏ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం

**గుర్తింపు కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**



**అనంతపురం సంక్షేమం, ఏప్రిల్ 21, (రిపబ్లిక్ న్యూస్):**
దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ గుర్తింపు కార్డులను శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పంపిణీ చేశారు. అనంతపురం నగరంలోని క్యాంపు కార్యాలయం వద్ద అందజేశారు
.ఈ కార్యక్రమంను వడియంపేట గ్రామ దివ్యాంగులతో కలిసి మాజీ సర్పంచ్ నాగార్జున నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు 21 రకాల దివ్యాంగతల కు చెందిన లబ్ధిదారులకు కూడా దివ్యాంగశక్తి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించారని పేర్కొన్నారు. దివ్యాంగులు ఉపాధి కొరకు, ఇతర అవసరాలకు దూర ప్రాంతాలకు వెళ్లి వచ్చేందుకు ఆర్థికంగా ఇబ్బంది లేకుండా ప్రభుత్వమే భారం భరిస్తూ దివ్యాంగ శక్తి పథకం అమలు చేయడమైనదన్నారు. దివ్యాంగులందరూ సకలాంగులకు సమానంగా ఉండాలని, ప్రభుత్వం అనేక రకాల సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. అనంతరం వేసవి ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున దివ్యాంగులందరికీ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మజ్జిగ అందజేశారు.ఆర్.టి.సి. బస్సు లో దివ్యాంగులుకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు కు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు , ఐ.టి.,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లకు దివ్యాంగుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

# వృత్తి విద్యా కోర్సులు యువత భవిష్యత్తుకు సోపానాలు

## ఎస్సై మహేష్ నాయుడు.





**ఓబులవారిపల్లి ఏప్రిల్ 21 రిపబ్లిక్ న్యూస్.**
ఓబులవారిపల్లి మండలం కొర్లకుంట మరియు కొత్త మంగంపేట మధ్యలో కడప చెన్నై జాతీయ రహదారి పక్కన ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యార్థులకు వృత్తి విద్య కోర్సులకు సంబంధించిన విద్యార్థులకు వృత్తి విద్య కోర్సు సర్టిఫికెట్లను అంబేద్కర్ గురుకుల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఓబులవారిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ మహేష్ నాయుడు, వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిలింగ్ ఆంధ్రప్రదేశ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ సాహెబ్ అందజేయడం జరిగిందని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ మన్సూర్ అలీ తెలిపారు. ఈ కార్యక్రమం ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఐ మహేష్ నాయుడు, షేక్ మస్తాన్ సాహెబ్ పాల్గొన్నారు, ఎస్సై మహేష్ నాయుడు మాట్లాడుతూ నేటి సమాజంలో మారుతున్న కాలానికి అనుగుణంగా యువతకు వృత్తి విద్య కోర్సులు వారి భవిష్యత్తుకు సోపానాలుగా దోహదపడతాయని యువతను ఉద్దేశించి అన్నారు, ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో చదువుతున్న 9,10వ తరగతి విద్యార్థులకు వృత్తి విద్య కోర్సులపై శిక్షణ ఇప్పించడం జరిగిందని తెలిపారు. ఇందులోఆటోమోటివ్, ఐటీ - ఐటీఈఎస్ కింద విద్యార్థులకుసచివాలయం, మరియు బైక్ షో రూమ్ లల్లో నియోజకవర్గం స్థాయి లో ఇంటర్న్షిప్ కు పంపించడం జరిగిందన్నారు . కోర్సు పూర్తయిన అనంతరం వృత్తి విద్య కోర్సు విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా వచ్చిన వృత్తి విద్య సర్టిఫికెట్లు మరియు టీ షర్ట్, కిట్లను 62 మంది విద్యార్థులకు అందిచడం జరిగిందన్నరు, . విద్యార్థులకు వృత్తి విద్యా కోర్స్ లు భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడతాయని షైక్ మస్తాన్ సాహెబ్ తెలిపారు. విద్యార్థి దశలోనే వృత్తి విద్యా కోర్స్ లపై అవగాహన కల్పిస్తే భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకునేందుకు ఎంతో ఉపయోగపడతాయని ఎస్ఐ మహేష్ నాయుడు
తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మన్సూర్ అలీ, శేఖర్ రెడ్డి, ఒకేషనల్ ట్రయినింగ్ టీచర్ శివకుమార్, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వ బడుల్లో చేర్పించండి

## శకునాల పాఠశాల ప్రధానోపాధ్యాయిని సునీత - ఉపాధ్యాయుల ఇంటింటా ప్రచారం





**ఓర్వకల్ఊ ప్రతినిధి, ఏప్రిల్ 21,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట,బడి పిలుస్తుంది రా కార్యక్రమాల లో భాగంగా ఓ ర్వకల్ మండలంలోని శకునాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు... మంగళవారం మజారా గ్రామమయినా తిప్పయపల్లెలో మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వ బడుల్లో చేర్పించశీడి అని ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని సునీత సూచన మేరకు.. జీవశాస్త్ర ఉపాధ్యాయుడు ప్రసాద్ రెడ్డి, భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు నాసర్ అలీ, వ్యాయామ ఉపాధ్యాయుడు నరసింహ, తిప్పయపల్లె ప్రాథమిక పాఠశాల హెచ్.ఎం మల్లేశ్వరి,ఉపాధ్యాయుడు బాలకృష్ణ గ్రామంలోని విద్యార్థుల ఇండ్లకు వెళ్లి వారి తల్లిదండ్రులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులతో మీ పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించడం వలన ప్రభుత్వం తరఫున వచ్చే సంక్షేమ పథకాల వివరాలను వారికి వివరించారు.తల్లికి వందనం ద్వారా రూ. 15000,విద్యార్థులకు సమ దుస్తులు,బూట్లు, సాక్స్,లు బెల్టు,పాఠ్యపుస్తకాలతోపాటు ,నోట్ బుక్స్, నాణ్యమైన మధ్యాహ్న భోజనం తో పాటు ఐ ఎఫ్ పి ప్యానల్ ద్వారా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన, విశాలమైన క్రీడా మైదానంలో శారీరక, మానసిక దృఢత్వాన్ని కల్పించే క్రీడలు, యోగా, ప్రాణాయామం, క్రమశిక్షణ కల్పించే మాస్ డ్రిల్, గ్రంథాలయ సౌకర్యము, సైన్స్ ప్రయోగశాల వీటితో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లలకు అందించబడతాయని తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల్లో పిల్లల చదువు కోసం ఇక పై లక్షల రూపాయలు ఖర్చు చేయడం అవసరం లేదని..చదువు కోసం ఖర్చు పెట్టే ప్రతి ఒక్క రూపాయి ఆదా చేసుకుని రేపు విద్యార్థుల భవిష్యత్తు కోసం దాచి ఉంచాలని సూచించారు. ఇంటింటా ప్రచారంపై విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తుల నుండి మంచి స్పందన లభించిందని ప్రధానోపాధ్యాయిని కమతం సునీత సంతోషం వ్యక్తం చేశారు

# నన్నూరు గ్రామంలో గత ప్రభుత్వంలో ఇచ్చిన ఇంటి స్థలాలకు నెంబర్లు వేయాలి

**కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి పేదవాడికి 3 సెంట్ల స్థలం ఇవ్వాలి**

**నన్నూరు గ్రామంలోని స్థానిక సమస్యలను పరిష్కరించాలి**

**సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న డిమాండ్ చేశారు**





**ఓర్వకల్లు ప్రతిని, ఏప్రిల్,21,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** సోమవారం రోజున నన్నూరు గ్రామ సచివాలయం వద్ద సిపిఎం పార్టీ నన్నూరు శాఖా కార్యదర్శి ఎస్ మధుసూదన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించి సచివాలయం అధికారి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న మండల నాయకులు టీ మల్లేష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా బి నాగన్న మాట్లాడుతూ గత ప్రభుత్వం చివరలో పేదలకు ఇచ్చిన ఇంటి ప్లాట్లకు నంబర్లు వెయ్యకుండా రెండు సంవత్సరాలుగా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గత రెండు సంవత్సరాలుగా పేదలకు ఇచ్చిన ప్లాట్ లకు నెంబర్లు వేస్తే ఆ ప్లాట్ ల లో ఇల్లు కట్టుకోవాలని ఎదురుచూస్తున్నారని అన్నారు కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా అనేకమంది పేదలు ఇంటి స్థలాల కోసం ఎదురుచూస్తున్నారు కూటమి ప్రభుత్వం ప్రతి పేదవాడికి మూడు సెంట్ల స్థలం ఇచ్చి ఐదు లక్షలతో పక్కా ఇల్లు నిర్మించాలని డిమాండ్ చేశారు ఇప్పటికైనా తక్షణమే మండలఅ ధికారులు స్పందించి నన్నూరు గ్రామంలోని గత ప్రభుత్వంలో ఇచ్చిన ప్లాట్లకు నంబర్లు వేసి ఎవరి స్థలం ఎక్కడుందో చూపించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో మండల ఆఫీసులను ఎంటి స్థలాల లబ్ధిదారులతో కలిసి ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆకుల మధు ఆంజనేయులు మల్లికార్జున సుబ్బమ్మ రంజాన్ లక్ష్మన్న హరికుమార్ తదితరులు పాల్గొన్నారు

# స్వీయ జన గణనకు ప్రజల భాగస్వామ్యం ఎంతైనా అవసరం

**ఎండిఓ రాజేందర్.**







**ఓబులవారిపల్లి ఏప్రిల్ 21 రిపబ్లిక్ న్యూస్.** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 2026 27 జనగణన కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఓబులవారిపల్లి లో జరిగిన గణన అవగాహన కార్యక్రమం జరిగినది, ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల అభివృద్ధి అధికారి ఎంవిఎన్ రాజేందర్ మాట్లాడుతూ స్వీయ జన గణన కార్యక్రమానికి ప్రజల సహకారం ఎంతైనా అవసరమని ఆయన సదస్సులో పాల్గొన్న ప్రజల ఉద్దేశించి అన్నారు జన గణన లో భాగంగా ప్రజలు స్వీయ గణన సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఎలా చేసుకోవాలి అనే విషయమై ఓబులవారి పల్లి గ్రామం లోని ప్రజలకు, మహిళలకు యువతకు ప్రాక్టికల్ గా స్వీయ జన గణన ఎలా ఆన్లైన్లో అప్లై చేయాలో నేర్పించడం జరిగినది. అంతేకాకుండా బ్యానర్లు, పోస్టర్స్ ద్వారా అవగాహన సదస్సు ఏర్పాటు చేసి సదస్సు లో ప్రజలకు నేర్పించడం జరిగినది. అలాగే మనమిత్ర, వాట్సాప్, సర్వీసులు పౌరులు తమ మొబైల్ నందు ఏ విధంగా అప్లై చేసుకోవాలి అనే విషయం పై పలు విధాలుగా అవగాహన కల్పించడమైనది, ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం వి ఎన్ రాజేంద్ర , మండల స్వర్ణ గ్రామం అధికారి పి. కృష్ణ, స్వర్ణ గ్రామ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పిఠాపురంలో ఫ్లెక్సీ చిచ్చు..

## వర్మ వర్సెస్ పెండెం దొరబాబు

**పిఠాపురంలో మరోసారి భగ్గుమన్న టీడీపీ-జనసేన వర్గపోరు**

**ప్రభుత్వ కార్యక్రమ ఫ్లెక్సీలో సీఎం ఫొటో లేకపోవడంపై వివాదం**

**టీడీపీ నేత వర్మ, జనసేన నేత దొరబాబు మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట**

**క్రమశిక్షణ తప్పితే సహించేది లేదంటూ వర్మ ఘాటు హెచ్చరిక**



**అమరావతి, ఏప్రిల్ 21 (రిపబ్లిక్ న్యూస్):** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో మిత్రపక్షాలైన టీడీపీ, జనసేన మధ్య విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ఓ ప్రభుత్వ కార్యక్రమ ఫ్లెక్సీలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఫొటో లేకపోవడం తీవ్ర వివాదానికి, తోపులాటకు దారితీసింది. మంగళవారం పిఠాపురంలో ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన (పీఎంజేఏవై) కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో సీఎం చంద్రబాబు ఫొటో లేకపోవడాన్ని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్వీఎస్ఎన్ వర్మ గమనించి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమంలో సీఎం ఫొటో పెట్టకపోవడం ప్రోటోకాల్ ఉల్లంఘనేనని ఆయన జనసేన నాయకులను, అధికారులను నిలదీశారు. ఈ క్రమంలో జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మలబాబుతో వర్మకు వాగ్వాదం జరిగింది. ఇంతలో మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు కల్పించుకుని వర్మపైకి దూసుకెళ్లడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఇరువర్గాల కార్యకర్తలు ఒకరినొకరు నెట్టుకోవడంతో తీవ్ర గందరగోళం నెలకొంది. వెంటనే పోలీసులు రంగప్రవేశం చేసి ఇరువర్గాలను శాంతింపజేశారు.

అనంతరం వర్మ మాట్లాడుతూ, దొరబాబు తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "జనసేన, టీడీపీ ఒకే కుటుంబం. కానీ, వైసీపీ నుంచి వచ్చిన వారు ఇక్కడ పెత్తనం చెలాయిస్తే ఎలా? క్రమశిక్షణ తప్పితే తోలు తీస్తా" అంటూ ఘాటుగా హెచ్చరించారు. పవన్ కల్యాణ్ గెలుపు కోసం తామంతా కష్టపడితే, గెలిపించిన టీడీపీ నాయకులపైనే దాడులు చేస్తారా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రికి అవమానం జరిగితే సహించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ ఘటన పిఠాపురంలో కూటమి పార్టీల మధ్య సమన్వయ లోపాన్ని మరోసారి బహిర్గతం చేసింది.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన ఐసీడీఎస్ పీడీ శశికళ



ఐసిడిఎస్ పిడి ను కలిసిన అనుబంధ శాఖల ఉద్యోగులు



జిల్లా కలెక్టర్ ను కలిసిన ఐ సి డి ఎస్ పి డి శశికళ

**అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 21, (రిపబ్లిక్ న్యూస్):**అనంతపురం కలెక్టర్ ఆనంద్ ను ఐసీడీఎస్ పీడీ శశికళ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసారు. రాయచోటి సీడీపీఓగా పని చేస్తున్న శశికళను అనంతపురం ఇంచార్జ్ పీడీగా నియమించిన సంగతి తెలిసిందే. జిల్లా కలెక్టర్ ను కలసి పూలమొక్క అందించారు. ఐసీడీఎస్ బలోపేతానికి, పథకాల అమలుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని, జిల్లాను ముందు వరుసలో నిలబెట్టేలా చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు.

**ఐసీడీఎస్ పీడీను కలిసిన అనుబంధ శాఖల ఉద్యోగులు**

అనంతపురం ఐసీడీఎస్ పీడీగా బాధ్యతలు చేపట్టిన పీడీ శశికళను ఐసీడీఎస్ అనుబంధ శాఖల ఉద్యోగులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసారు. డీసీపీఓ మంజునాథ్, సోషల్ వర్కర్ తోపు వెంకట్ కుమార్, డేటా అనలిస్ట్ సమీర్ కుమార్, అకౌంటెంట్ రాజేశ్, చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్ ఇర్ఫాన్, కౌన్సిలర్ సురేష్, సూపర్ వైజర్ నవీన్ పీడీని కలిసిన వారిలో ఉన్నారు. ప్రొటెక్షన్ ఆఫీసర్లు వెంకటేశ్వరి, చంద్రకళ, లీగల్ ఆఫీసర్ సంధ్య, చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్ నిర్మల, డీఈఓ రామాంజినమ్మ, సోషల్ వర్కర్లు శ్రీలక్ష్మి, వసంతలక్ష్మి, ఔట్ రీచ్ వర్కర్ వాల్మీకి రమాదేవి, కమల, కేస్ వర్కర్ సుహాసిని కూడా పీడీని కలిసి, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# అనారోగ్యంతో చికిత్స పొందుతున్న వైసీపీ కార్యదర్శి

**పరామర్శించిన మాజీ ఎంపీ డా. తలారి రంగయ్య**

**బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పిన మాజీ ఎంపీ**



**రిపబ్లిక్ క్రైమ్, ఏప్రిల్ 21,కళ్యాణదుర్గం/అనంతపురం** వైసీపీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి తెనగల్లు (గుర్రం) నాగభూషణం గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ అనంతపురంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య మంగళవారం ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా తలారి రంగయ్య ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని అక్కడి వైద్యులకు సూచించారు. అనంతరం లింగప్ప గారి కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారికి ధైర్యం చెప్పారు. నాగలింగప్ప త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తలారి రంగయ్య వెంట ఏనుములదొడ్డి మాజీ సర్పంచ్ విజయ్ కుమార్ ఉన్నారు

# ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ ఫీజు త్వరగా చెల్లించండి

**మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మరియ దాస్**




**బేతంచెర్ల ప్రతినిధి,ఏప్రిల్ 21,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** ఇంటర్మీడియట్ మే నెలలో జరగబోయేటువంటి సప్లిమెంటరీ మరియు ఇంప్రూవ్మెంట్ పరీక్షలకు మొదటి సంవత్సరం మరియు రెండవ సంవత్సరం విద్యార్థులు పరీక్ష ఫీజును త్వరగా చెల్లించుకోవాలని బేతంచర్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ మరియ దాస్ మంగళవారం ఓ ప్రకటన లో తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ... ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫెయిల్ అయినటువంటి విద్యార్థులు 600 రూపాయలు, మొదటి సంవత్సరము మరియు రెండవ సంవత్సరం కలిపి ఎన్ని సబ్జెక్టులు ఫెయిల్ అయిన 1200 రూపాయలు చెల్లించాలని, మొదటి సంవత్సరం ఇంప్రూవ్మెంట్ వ్రాయాలనుకున్నటువంటి వాళ్ళు ఒక సబ్జెక్టుకి అయితే 760 రూపాయలు, రెండు సబ్జెక్టులకే 920 రూపాయలు, మూడు సబ్జెక్టులకైతే 1080 రూపాయలు, నాలుగు సబీజెక్టులయితే 1240, ఐదు సబ్జెక్టులైతే 1400 చెల్లించాలని పరీక్ష ఫీజు చెల్లించుకోవడానికి చివరి తేదీ ఏప్రిల్ 27వ తేదీ కావున మార్చిలో పరీక్షలు రాసిన విద్యార్థులు మే నెలలో ఇంప్రూవ్మెంట్ మరియు సప్లిమెంటరీ కి ఫీజు చెల్లించుకోగలరని తెలియజేశారు. అదే విధంగా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులు కూడా ఈ సంవత్సరం కొత్తగా బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ప్రవేశపెట్టిన ఇంప్రూవ్మెంట్ విధానం ప్రకారం సెకండియర్ కి కూడా ఇంప్రూవ్మెంట్ రాసుకోవడానికి అవకాశం కల్పించడం జరిగిందని ఆయన తెలియజేశారు.

# చిన్న పీర్ల సావిడి ముజావర్ల ఇంటిని ప్రారంభించిన

## వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి



**ఓర్వకల్లు ప్రతినిధి, ఏప్రిల్21,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్లు మండల పరిధిలోని లొద్దిపల్లె గ్రామంలో చిన్న పీర్ల సావిడి ముజావర్ల కోసం రూ. 2,40,000 వ్యయంతో నిర్మించిన గృహాన్ని కాటసాని రామభూపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ గృహాన్ని లొద్దిపల్లె గ్రామ మాజీ సర్పంచ్ రాజేశ్వరరెడ్డి కుమారులు ప్రసాద్ రెడ్డి, సురేష్ రెడ్డి నిర్మించగా, పీర్ల సావిడి గ్రామ కమిటీ సభ్యుడు గజ్జల మాధవస్వామి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల వల్ల ప్రజలకు ఎంతో మేలు జరిగిందన్నారు. అయితే అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు ప్రస్తుతం ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు ఈ విషయాలను గమనించి అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, గ్రామ నాయకులు ప్రభాకర్ రెడ్డి, వై నాగేంద్రనాథ్ రెడ్డి, నారాయణరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ వీరభద్రారెడ్డి, గజ్జల వెంకటేశ్వర్లు, గజ్జల సూర్యనారాయణ, గజ్జల స్వాములు వెంకటస్వామి, వెంకటరాముడు, ఎర్రమద్దిలేటి, మాజీ సర్పంచ్ మద్దిలేటి, బొగ్గుల రమేష్, బైరాపురం గ్రామ నాయకులు రామకృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి, చిన్నపిల్లల సావిడి ముజావర్లు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వివక్ష లేని సమాజాన్ని నిర్మించడమే ధ్యేయం

**ఎస్సీలకు రక్షణ కల్పించాలి.. ఇందుకు అధికారులు సహకరించాలి**

**ఎస్సీలపై దాడులు జరిగినప్పుడు పోలీసు ఖచ్చితంగా కేసులు నమోదు చేయాలి**

**దళితులకు రక్షణగా ఎస్సీ కమిషన్ ఎల్లప్పుడూ ఉంటుంది**

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ కెఎస్.జవహర్**

**జిల్లా కలెక్టర్, ఎస్పీ ప్రజల అవసరాలకు అనుగుణంగా సమర్థవంతంగా పనిచేస్తున్నారని రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ అభినందన**





**అనంతపురం ప్రతినిధి, ఏప్రిల్ 21,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో వివక్ష లేని సమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా ఎస్సీ కమిషన్ చేస్తుందని, ఎస్సీలకు రక్షణ కల్పించాలని, ఇందుకు అధికారులు సహకరించాలని, వారి సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ కెఎస్.జవహర్ ఆదేశించారు.అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో మంగళవారం మధ్యాహ్నం ఆయా శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, పోలీసు అధికారులతో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ కెఎస్.జవహర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమీషన్ సభ్యులు బిక్షం మేకల, డాక్టర్ ప్రకంటి గౌతమ్ రాజు, రామాంజినమ్మ, రాష్ట్ర షెడ్యూల్ కులముల కమీషన్ ఉప సంచాలకులు బి.జీవపుత్ర కుమార్, డిఆర్ఓ ఏ.మలోల, ఆర్డీఓలు కేశవనాయుడు, ఆర్బీఎస్కె శ్రీనివాస్, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి ఖుష్బూ కొఠారి, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఎస్సీ అట్రాసిటీ కేసులు వేగవంతం

ఈ సందర్భంగా ఎస్సీ కమీషన్ చైర్మన్ కెఎస్.జవహర్ మాట్లాడుతూ ఒకప్పుడు వెనుకబడిన జిల్లాగా ఉన్న అనంతపురం, నేడు హార్టికల్చర్ హబ్‌గా మారి ఎంతో అభివృద్ధి చెందిందని కొనియాడారు. కరువు ప్రాంతమైన రాయదుర్గాన్ని కూడా అభివృద్ధి పథంలోకి తెచ్చిన వైనాన్ని ప్రస్తావించారు. తాను గతంలో ఎక్సైజ్ శాఖలో పనిచేశానని, అప్పట్లో నవోదయం కార్యక్రమాల ద్వారా మద్యం అమ్మేవారిలో, తాగేవారిలో మార్పు తెచ్చేందుకు, వారి సంక్షేమం కోసం కృషి చేశానని గుర్తు చేసుకున్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ అట్రాసిటీ కేసుల వివరాలకు సంబంధించి గుంతకల్లులో 7 పిటిషన్లకు గానూ 2 మాత్రమే పరిష్కారమయ్యాయని, మిగిలినవి పెండింగ్‌లో ఉన్నాయని, అనంతపురంలో 22 పిటిషన్లు ఉంటే కేవలం ఒకటి మాత్రమే పరిష్కారమైందని, 21 పెండింగ్‌లో ఉన్నాయని వేగవంతం చేయాలని సూచించారు. మొత్తం జిల్లా వ్యాప్తంగా 128 కేసులకు గానూ చాలా తక్కువ కేసులపై మాత్రమే చర్యలు తీసుకున్నట్లు నివేదికలు అందాయని పేర్కొన్నారు. జిల్లాలో సమర్థవంతమైన యువ అధికారులు ఉన్నారని, కింది స్థాయి సిబ్బంది అలసత్వం వల్ల కేసులు పెండింగ్‌లో ఉంటున్నాయన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ గారితో మాట్లాడి, ఈ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

## గ్రామీణ ప్రాంతాల్లో కుల వివక్ష ఇంకా ఉంది

పట్టణ ప్రాంతాల్లో వివక్ష కనిపించకపోయినా, గ్రామీణ ప్రాంతాల్లో కుల వివక్ష ఇంకా ఉందన్నారు. గతంలో ఉన్న 'రెండు గ్లాసుల' పద్ధతి ఇప్పుడు 'రెండు బెంచీల' రూపంలోకి మారిందని, అభివృద్ధి చెందిన నేటి కాలంలో కూడా ఇలాంటి వివక్ష ఉండటం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఎస్సీ కమిషన్ అనేది కేవలం కార్పొరేషన్ లాంటిది కాదని, ఇది రాజ్యాంగబద్ధమైన సంస్థ అని, దళితుల ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ప్రభుత్వం మరియు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తామని స్పష్టం చేశారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల రెడ్రెసల్ సంతృప్తికరంగా సకాలంలో పరిష్కరించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ తాను సమీక్ష నిర్వహించి యాక్షన్ టేకెన్ రిపోర్ట్ సమర్పించాలన్నారు. కులాంతర వివాహాలు ప్రోత్సాహకాలు అందేలా మరింత మెరుగ్గా చర్యలు తీసుకోవాలని, అందరూ సమానమే అనే భావన కలిగించి ఇంకా అక్కడక్కడ ఉన్నటువంటి రెండు గ్లాసుల విధానం రూపుమాపేలా చర్యలు తీసుకోవాలన్నారు. టీటీడీలో కూడా 6 సంవత్సరాల పైగా ప్రమోషన్ల వివాదం సమీక్షించి తగు సూచనలు ఇచ్చామన్నారు. ఈ వివక్ష ఎప్పుడైతే దూరం అయితుందో అప్పుడే నిజమైన మార్పు వస్తుందన్నారు. పోలీసులు తాము కంప్లైంట్ ఇచ్చేందుకు వచ్చే ఫిర్యాదుదారులకు చిరునవ్వుతో మంచిగా మాట్లాడి ఫిర్యాదు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. పిజిఆర్ఎస్ అర్థవంతంగా అర్జీదారులకు పూర్తి పరిష్కారం చేయించాలని అన్నారు.

## ఎస్సీ, ఎస్టీ హాస్టల్స్‌లో విద్యార్థుల భద్రతపై ప్రత్యేక దృష్టి

శ్రీకాకుళం జిల్లాలో ఒక సెలూన్ షాపులో దళితుడికి జరిగిన అవమానాన్ని ప్రస్తావిస్తూ, నేటికీ సమాజంలో కుల వివక్ష కొనసాగుతుండటంపై ఆందోళన వ్యక్తం చేశారు. బాధితుల పట్ల పోలీసులు 'ఫ్రెండ్లీ పోలీసింగ్' ఉండాలని, ఫిర్యాదులు తీసుకోవడంలో జాప్యం లేకుండా చూడాలన్నారు. కేవలం శారీరక దాడులే కాకుండా, ఆర్థిక వేధింపులు మరియు భూకబ్జాలు కూడా ఎస్సీలపై జరుగుతున్న అట్రాసిటీల కిందకే వస్తాయన్నారు. అనంతపురంలో కులాల మధ్య సఖ్యత బాగుందని మెచ్చుకుంటూనే, గ్రామీణ ప్రాంతాల్లో మార్పు రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అధికారులు బాధ్యతగా పని చేయాలని, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను సానుభూతితో స్వీకరించాలని సూచించారు. తనది సంస్కరణల బాట అని, అది సాధ్యం కానప్పుడు నిర్మూలన, కఠిన చర్యలు తప్పదన్నారు. ఎస్సీ, ఎస్టీ హాస్టల్స్‌లో విద్యార్థుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఇటీవల జరిగిన కొన్ని సంఘటనల నేపథ్యంలో, విద్యార్థుల తల్లిదండ్రుల లేదా సంరక్షకుల ఫోటోలు, వివరాలతో కూడిన రిజిస్టర్‌ను నిర్వహించాలని ఆదేశించారు. పనులను వాయిదా వేయకుండా వెంటనే పూర్తి చేయాలని చెప్పారు. అధికారులు ప్రజల కోసం పని చేయాలని, వారిని ఇబ్బంది పెట్టకుండా కనీస బాధ్యతతో వ్యవహరించాలన్నారు.

## భూ వివాదాలు, సర్వే సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

అనంతరం మీడియాతో ఎస్సీ కమీషన్ చైర్మన్ మాట్లాడుతూ 2018 తర్వాత ఏ కమీషన్ చేయని విధంగా ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసుకునేందుకు విస్తృత క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి, సంబంధిత అధికారుల ద్వారా వాటిని తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎస్సీలపై వివక్ష లేదా దాడులు జరిగినప్పుడు ఖచ్చితంగా అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అట్రాసిటీ కేసులను తప్పుడు కేసులుగా తేల్చే ముందు ఎఫ్ఐఆర్ (ఎఫ్ ఐ ఆర్) నమోదు చేసి పూర్తి విచారణ జరపాలని సూచించారు.అనంతపురం జిల్లా పర్యటనలో మొత్తం 216 ఫిర్యాదులు అందగా, అందులో అత్యధికంగా భూములకు సంబంధించినవే ఉన్నాయన్నారు. శాంతి భద్రతలు పరిరక్షణలో అనంతపురం జిల్లా కలెక్టర్, ఎస్పీ ప్రజల అవసరాలకు అనుగుణంగా సమర్థవంతంగా పనిచేస్తున్నారని అభినందించారు. విద్యుత్ శాఖ పరిధిలో దళితులకు వ్యవసాయ కనెక్షన్ల విషయంలో సీనియారిటీ ప్రాతిపదికన కాకుండా, ప్రాధాన్యతనిచ్చి వెంటనే కనెక్షన్లు ఇవ్వాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. రెవెన్యూ శాఖ పరిధిలో భూ వివాదాలు, డబుల్ రిజిస్ట్రేషన్లు, సర్వే సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. దళితులకు భూమి, ఆర్థిక లేదా సామాజిక పరంగా ఏ సమస్య ఎదురైనా అది అట్రాసిటీ కిందకే వస్తుంది. వారికి రక్షణగా ఎస్సీ కమిషన్ ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు.సివిల్ రైట్స్ డే క్రమం తప్పకుండా నిర్వహించాలని అన్నారు. అట్రాసిటీ ఫ్రీ రాష్ట్రం ఆవిష్కృతం కావాలి అని ఆకాంక్షించారు. ప్రగతి పథంలో రాష్ట్రం ఉండేలా పని చేయాలాని అధికారులకు సూచించారు. విద్యా వ్యవస్థ ద్వారా అందరి పిల్లలతో పాటు ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాల వారు అందరూ అక్షరాస్యులుగా, మంచి విద్యావంతులుగా తయారయ్యేలా కృషి చేయాలని సూచించారు. సింపతీ తో కాకుండా ఎంపథీ తో పని చేయాలని సూచించారు.పలు అర్జీలపై అధికారులతో సమీక్షించి పలు సూచనలు చేశారు ఎస్సీ కమిషన్ సభ్యులు మాట్లాడుతూ ఎస్సీ లకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి వారికి అండగా నిలవాలని కోరారు.





## ఎస్సీలకు సమస్యలను పరిష్కరించేందుకు అన్ని చర్యలు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కి సంబంధించిన కేసులు, పరిహారం వివరాలు, పోలీస్ తరపున నుంచి తీసుకున్న చర్యలు, అదేవిధంగా పెండింగ్ సమస్యల గురించి వివరించారు. ఎస్సీలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## జిల్లాలో 2021 నుంచి 525 కేసులను నమోదు

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ జిల్లాలో 2021 నుంచి 525 కేసులను నమోదు చేయడం జరిగిందని, అందులో ఏ కేసు ఏ స్థాయిలో ఉందో, చార్జిషీట్ దాఖలు చేసిన కేసులకు సంబంధించిన వివరాలను వివరించారు.సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్సీ కమిషన్ చైర్మన్, సభ్యులను శాలువా కప్పి సన్మానించగా చైర్మన్ కలెక్టర్ ఎస్పీ లను సన్మానించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, ఎస్డీసిలు రామ్మోహన్, ఆనంద్, నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత్ రావు, తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ చౌదరి, ట్రైనీ ఐపిఎస్ అశ్విన్ మనిదీప్, గుంతకల్ ఎస్డిపిఓ శ్రీనివాసులు, డిఎస్పీలు మహబూబ్ భాష, రవిబాబు, టి.శ్రీనివాస్, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, ఏపీఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, సిపిఓ అశోక్ కుమార్, ఎస్సి కార్పొరేషన్ ఈడి కుముద, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, పీఆర్ ఎస్ఈ సుబ్బారాయుడు, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి అర్చన, డిసిఓ అరుణకుమారి, హౌసింగ్ పిడి శైలజ, సివిల్ సప్లయిస్ డిఎం రమేష్ రెడ్డి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, ఏపిఎస్ఆర్టిసి ఆర్ఎం శ్రీలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి రవి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, చేనేత జౌళి శాఖ ఏడి వరప్రసాద్, డ్వామా పిడి సలీమ్ భాష, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కల్యాణ్ ఆరోగ్యం కోసం కొండగట్టు ఆలయంలో ప్రత్యేక పూజలు



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని కోరుతూ చొప్పదండి నియోజకవర్గ జనసేన శ్రేణులు జగిత్యాల జిల్లాలోని ప్రఖ్యాత కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవన్ కల్యాణ్ త్వరగా కోలుకుని, సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాసేవలో నిమగ్నం కావాలని జనసేన నేతలు స్వామిని కోరుకున్నారు.

ఈ పూజల్లో మొగిలిపాలెం రమేశ్, తడగొండ నర్సింగ్ బాబు, దూడం శ్రీనాథ్, కనకట్ల శ్రీనివాస్, పలువురు జనసేన కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పవన్ కల్యాణ్‌కు కొండగట్టు అంజన్న అంటే ఎంతటి అపారమైన నమ్మకమో అందరికీ తెలిసిందే. ఇప్పుడు అదే క్షేత్రంలో ఆయన కోసం పూజలు నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# ప్రపంచంలోనే అత్యంత వేడి నగరాల్లో ఒకటిగా మంచిర్యాల

తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. భానుడి భగభగలకు రాష్ట్ర ప్రజలు అల్లాడిపోతున్నారు. ఎండల తీవ్రత ఏ స్థాయిలో ఉందంటే, మంచిర్యాల ప్రపంచంలోనే అత్యంత వేడి నగరాల్లో ఒకటిగా నిలిచింది. అమెరికాకు చెందిన ప్రముఖ వాతావరణ సంస్థ 'ఎల్డోరాడో వెదర్' తాజాగా రూపొందించిన ప్రపంచంలోని 100 అత్యంత వేడి నగరాల జాబితాలో మంచిర్యాల 14వ స్థానంలో నిలవడం గమనార్హం.

సోమవారం (ఏప్రిల్ 20) మంచిర్యాలలో 43.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఎల్డోరాడో వెదర్ జాబితాలో మహారాష్ట్రలోని అకోలా 45 డిగ్రీలతో అగ్రస్థానంలో ఉంది. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలను పరిశీలిస్తే.. కొత్తగూడెం, గద్వాలలో 43.3, నిర్మల్, నిజామాబాద్‌లలో 43.0 డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రాంతంలో ఎండలు ఇంత తీవ్రంగా ఉండటానికి భౌగోళిక కారణాలతో పాటు అటవీ విస్తీర్ణం తగ్గడమే ప్రధాన కారణమని వాతావరణ శాఖ (ఐఎండీ) శాస్త్రవేత్తలు విశ్లేషిస్తున్నారు. మహారాష్ట్రలోని విదర్భ సరిహద్దులో ఉండటం వల్ల, మధ్య భారతం నుంచి వీచే పొడి, వేడి గాలులు ఇక్కడ ఉష్ణోగ్రతలను అమాంతం పెంచుతున్నాయి. దీనికి తోడు 2021లో 18,561 చదరపు కిలోమీటర్లుగా ఉన్న తెలంగాణ అటవీ విస్తీర్ణం, 2023 నాటికి 18,456 చదరపు కిలోమీటర్లకు తగ్గింది. ప్రధానంగా ఆదిలాబాద్, కొత్తగూడెం, ఆసిఫాబాద్ జిల్లాల్లో పచ్చదనం తగ్గడం వల్లే సహజసిద్ధమైన చల్లదనం లోపించి హీట్ వేవ్స్ తీవ్రత పెరుగుతోందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

మరోవైపు రాజధాని హైదరాబాద్‌లోని పట్టణ ప్రాంతాలు కూడా గ్లోబల్ హీట్ లిస్టులో చేరుతున్నాయి. మూసీ నది పరీవాహక ప్రాంతం కావడం, వేగంగా జరుగుతున్న పట్టణీకరణ, భూగర్భ జలాలు పడిపోవడం వల్ల ఇక్కడ వేడి ఎక్కువగా ట్రాప్ అవుతోంది. నగరంలోని న్యూ నాగోల్ ప్రాంతంలో 41.7 డిగ్రీల సెల్సియస్ నమోదు కాగా, ముషీరాబాద్‌లో 41.6, అంబర్‌పేటలో 41.4, మల్కాజిగిరి, ఎల్బీనగర్ ప్రాంతాల్లో 41.3, మెహదీపట్నంలో 41.1 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి.

రాష్ట్రవ్యాప్తంగా పగటిపూట ఎండలు దంచికొడుతున్నా.. రానున్న 24 గంటల్లో కొన్ని చోట్ల ఊరట లభించే అవకాశం ఉంది. నిజామాబాద్, నల్గొండ, సూర్యాపేట, రంగారెడ్డి, హైదరాబాద్, వరంగల్, హనుమకొండ, వికారాబాద్, మెదక్, మేడ్చల్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల, కామారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లో సాయంత్రం వేళ ఉరుములు, మెరుపులతో కూడిన గాలివాన కురిసే సూచనలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది. అయితే, పగటి పూట ఎండ తీవ్రత మాత్రం 40 నుంచి 45 డిగ్రీల మధ్యే కొనసాగే ప్రమాదం ఉందని, బయటకు వచ్చే ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.




# ఆదాయం ఫుల్.. విధులు నిల్లు

**10 గంటలు దాటిన ఇంకా విధులకు హాజరు కానీ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులు**

**ఎండల్లో కార్యాలయాలనికి పనుల నిమిత్తం తిరుగు విలవిలాడుతున్న ప్రజలు**







**నంద్యాల్ర, ఏపిల్ 21, (రిపబ్లిక్ న్యూస్):** : నంద్యాల పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మంగళవారం ఉదయం పది గంటలు దాటిన అధికారులు ఎవరు విధులకు హాజరు కాలేదని ప్రజలు ఉసురుమంటున్నారు. ఆదాయం ఫుల్ అందుకుంటున్నారు కానీ.., విధుల్లో మాత్రం నిర్లక్ష్యం వ్యవహరిస్తారని ప్రజలు అసహానం వ్యక్తం చేస్తున్నారు. మండే ఎండల్లో ఎక్కడెక్కడి నుండో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి ప్రజలు పనుల నిమిత్తం వచ్చి అధికారులు లేక ఎండల్లో పడిగాపులుకాస్తు ప్రజలు తీవ్ర అసంతృప్తితో వెనుతిరిగి వెళ్తున్నారు.

# వివో ఏలకు స్మార్ట్‌ఫోన్ల పంపిణీ ప్రారంభం

**జిల్లాలో 1,086 మంది లబ్ధిదారులకు 5జి ఫోన్లు**

**స్వయం సహాయక సంఘాల సేవలకు సాంకేతిక బలం**

**మొబైల్ బుక్ కీపింగ్‌తో ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకత**



**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 21(రిపబ్లిక్ న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల ఎస్ హెచ్ జి ఎస్ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు, విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్ వివో ఏ ఎస్ కు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి రాజకుమారి పేర్కొన్నారు మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో విఓఏ లకు స్మార్ట్‌ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో సాంకేతిక సహకారాన్ని బలోపేతం చేసే దిశగా నంద్యాల జిల్లాలో విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లకు స్మార్ట్‌ఫోన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ స్మార్ట్‌ఫోన్లు కీలకంగా ఉపయోగపడతాయని ఆమె పేర్కొన్నారు. జిల్లాలోని మొత్తం 1,086 మంది వివో ఏలకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అత్యాధునిక 5+ సదుపాయం కలిగిన స్మార్ట్‌ఫోన్లు పంపిణీ చేయడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం నియోజకవర్గాల వారీగా ప్రజా ప్రతినిధుల సమక్షంలో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ స్మార్ట్‌ఫోన్లు గ్రామీణ మహిళా సంఘాల అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. సంఘాల ఆర్థిక లావాదేవీలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం సులభతరం అవుతుందని, ముఖ్యంగా మొబైల్ బుక్ కీపింగ్ నిర్వహణకు ఇది ఎంతో దోహదపడుతుందని తెలిపారు. అలాగే 'మన డబ్బులు మన లెక్కలు' వంటి ఆర్థిక నిర్వహణలో పారదర్శకత పెంపొందించేందుకు ఈ పరికరాలు ఉపయుక్తమవుతాయని చెప్పారు. ప్రభుత్వ పథకాల సమాచారాన్ని వేగవంతంగా గ్రామీణ ప్రజలకు చేరవేయడంలో కూడా ఈ స్మార్ట్‌ఫోన్లు కీలకంగా ఉపయోగపడతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామీణాభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో సాంకేతికత వినియోగం మరింత విస్తరించాలని, వివో ఏఈ



సదుపాయాన్ని సమర్థంగా వినియోగించి సంఘాల పురోగతికి కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

# రంగాపురం లో ఏటీఎం బంద్

**- ఏటీఎం సేవలు లేక ఇక్కట్లు పడుతున్న కస్టమర్లు**

**- ప్రైవేట్ వ్యక్తులు విత్డ్రాలకు కమిషన్ వసూలు చేస్తున్న వైనం**

**- త్వరగా ఏటీఎం సేవలు పునఃప్రారంభించాలని ప్రజల విజ్ఞప్తి**




**బేతంచెర్ల ప్రతినిధి,ఏప్రిల్ 21,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

బేతంచర్ల మండలం ఆర్ ఎస్ రంగాపురం గ్రామం లో ఉన్న స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా ఏ టి ఎం గత రెండు వారాలు గా మూత పడినట్లు గ్రామస్థులు మంగళవారం విలేకరులకు తెలిపారు. స్థానిక గ్రామస్తులు మాట్లాడుతూ... ఏ టి ఎం తెరుచుకోక డబ్బుల కోసం నా నా ఇబ్బందులకు గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డబ్బులు అత్యవసరం అయి ప్రయివేట్ వ్యక్తుల దగ్గరికి వెళ్తే 1000 రూపాయలు మీద దాదాపు 20 నుండి 40 రూపాయలు మేర వసులు చేస్తున్నారని, ఎన్ని వేలు తీసుకుంటే అంత కమిషన్ ఇవ్వాల్సిన దుర్గతి ఏర్పడిందని వారు వాపోయారు. ఏదిఏమైనా సంబంధిత అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలి గ్రామస్తులు మరియు ఎస్ బి ఐ కస్టమర్ లు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎరువుల నియంత్రణపై కలెక్టర్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ సమావేశం

**యూరియా దుర్వినియోగంపై కట్టుదిట్టమైన చర్యలకు ఆదేశాలు**

**నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచన**

**ఎరువుల అక్రమ రవాణాపై కఠిన చర్యలు: ఎస్పీ హెచ్చరిక**

**కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన శిక్షలు తప్పవు**



**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 21 (రిపబ్లిక్ న్యూస్):** వ్యవసాయేతర పరిశ్రమల అవసరాల కోసం యూరియాను వినియోగించినట్లయితే, సంబంధిత వారిపై కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఎరువుల టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, నంద్యాల సబ్‌డివిజన్ ఏఎస్పీ ఎం. జావళి ఆల్ఫోన్స్, వ్యవసాయ శాఖ జేడీ వెంకటేశ్వర్లు, సంబంధిత వ్యవసాయ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు సరఫరా చేయాల్సిన యూరియా వంటి ఎరువులు పరిశ్రమల (ఇండస్ట్రీస్) వైపు మళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యూరియాను అవసరమైన మోతాదులోనే వినియోగించేలా రైతులను అవగాహన కల్పించడంతో పాటు, యూరియా ప్రత్యామ్నాయంగా నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించాలని అధికారులను సూచించారు. అలాగే గ్రామ, మండల, డివిజన్ మరియు జిల్లా స్థాయిలలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి, ఎరువుల సరఫరా మరియు వినియోగంపై నిరంతరం నిఘా ఉంచాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఇతర జిల్లాలకు ఎరువుల అక్రమ రవాణా జరగకుండా టాస్క్ ఫోర్స్ బృందాలు కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ, రైతులకు అందాల్సిన ఎరువుల



విషయంలో ఎవరైనా కావాలని కృత్రిమ కొరత సృష్టిస్తే, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువుల అక్రమ రవాణా (స్మగ్లింగ్) వంటి చర్యలకు పాల్పడిన వారిపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. టాస్క్ ఫోర్స్ బృందాలు నిరంతరం ఎరువుల దుకాణాలపై తనిఖీలు నిర్వహిస్తూ, సరఫరా వ్యవస్థను పర్యవేక్షిస్తాయని ఆయన వెల్లడించారు. ఈ విషయమై సంబంధిత పోలీసు అధికారులకు కూడా కఠిన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ టాస్క్ ఫోర్స్ కమిటీలో సివిల్ సప్లైస్ డీఎం, జిల్లా రెవెన్యూ అధికారి, ఇండస్ట్రీస్ డీఎం తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ పోర్టల్ ద్వారా తన వివరాలను స్వచ్ఛందంగా నమోదు చేసుకున్న మంత్రి ఎన్ఎండి ఫరూక్.



**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 21 (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల గాంధీ చౌక్ లో ఉన్న తన నివాసం నందు జనగణన కార్యక్రమంలో భాగంగా స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమురేషన్) ప్రక్రియలో ఆన్లైన్ పోర్టల్ ద్వారా తన వివరాలను స్వచ్ఛందంగా నమోదు చేసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ శాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్.. మొత్తం 33 ప్రశ్నలతో కూడిన ఈ సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియను నంద్యాల తాసిల్దార్ శ్రీనివాసులు, నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న వివరించారు అనంతరం మంత్రి ఫరూక్ స్వయంగా ంవ.ఎవఅంబం.స్ర్శజ.అఅ వెబ్ సైట్ ద్వారా వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ దేశ అభివృద్ధి, ఆర్థిక సంస్కరణలు, పేదల అభ్యున్నతికి జనగణన కీలకమని తెలిపారు . దేశంలోని మారుమూల గ్రామాల్లో నివసిస్తున్న ప్రతి వ్యక్తి కూడా తమ కుటుంబ వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, దేశ జనాభా లెక్కలు సక్రమంగా నమోదు కావడం ద్వారా అభివృద్ధి ప్రణాళికలు, యువతకు ఉపాధి అవకాశాలు, పరిశ్రమల స్థాపనకు దోహదపడుతాయని, ప్రపంచ దేశాల్లో మన దేశ స్థానాన్ని సుస్థిరం చేయడానికి ఈ జనగణన కీలక పాత్ర పోషిస్తుందని కావున ప్రజలందరూ పెద్దఎత్తున జనగణనలో పాల్గొని దేశాభివృద్ధికి దృఢమైన పునాది వెయ్యాలన్నారు. ఈ నెల 30 వ తేదీ వరకూ ప్రజలు స్వయంగా ఆన్ లైన్ లో తమ ఇళ్లకు సంబంధించిన వివరాలు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించామని, మే 1 తేదీ నుంచి 30 తేదీ వరకూ ఎన్యుమరేటర్ అధికారులు ఇంటింటికీ వెళ్లి భౌతికంగా ఇళ్ల గణన ప్రక్రియ కూడా చేపడతారని తెలియజేశారు.

# నంద్యాలను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమిష్టి కృషి అవసరం

**నాటు సారా తయారీపై కట్టుదిట్టమైన చర్యలు తప్పనిసరి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 21 (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల జిల్లాను పూర్తిగా డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్‌తో కలిసి మత్తు పదార్థాల నియంత్రణపై నిర్వహించిన ఎన్‌కోర్డ్ జిల్లాస్థాయి కమిటీ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా నాటు సారా తయారీ జరుగుతున్న మారుమూల గ్రామాలు, చెంచు తాండాలను గుర్తించి, ఆ కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపి పూర్తిగా నిర్మూలించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకు సూచించారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా పాఠశాలలు, కళాశాలల స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆమె తెలిపారు. తల్లిదండ్రులు చిన్నతనం నుంచే పిల్లల్లో మంచి అలవాట్లు, విలువలను పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్‌లో అనుతీర్ణులైన విద్యార్థులు చెడు అలవాట్లకు గురయ్యే అవకాశాలు ఉన్న నేపథ్యంలో, వారికి ప్రత్యేక శిక్షణ అందించి సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై ఎక్సైజ్, పోలీస్, విద్యాశాఖల సమన్వయంతో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యాసంస్థల యాజమాన్య కమిటీలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ యువతను రక్షించేందుకు కృషి చేయాలని సూచించారు. అలాగే నాటు సారా తయారీ జరుగుతున్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించి, ఆ కుటుంబాలను అక్రమ కార్యకలాపాల నుంచి దూరం చేయాలని తెలిపారు. ముఖ్యంగా నందికొట్కూరు మండలంలోని షికారు కాలనీ వాసులకు ఉపాధి అవకాశాలు కల్పించి అక్రమ మద్యం తయారీని పూర్తిగా నివారించాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ, ఇతర ప్రాంతాల నుంచి అక్రమంగా దిగుమతి అవుతున్న గంజాయి, గుట్కా వంటి మత్తు పదార్థాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక డ్రైవ్‌లు చేపడుతోందని తెలిపారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ మత్తు పదార్థాల విక్రయాలపై దాడులు కొనసాగిస్తున్నామని చెప్పారు. మత్తు పదార్థాలు లభ్యమవుతున్న ప్రదేశాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని, విద్యాసంస్థల్లో విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై సమగ్ర అవగాహన కల్పించాలని కళాశాల యాజమాన్యాలకు సూచించారు. ఈ సమావేశంలో ఎక్సైజ్, పోలీస్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, డీఈవో, ఐసీడీఎస్, బీసీ, ఎస్సీ వెల్ఫేర్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com